ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -331 పేజీలు - 8 వెల - 03/- బుధవారం18 మార్చి 2026

## కాబూల్ ఆసుపత్రిపై పాక్ దాడి..

ఘటనలో 400 మందికి పైగా మృతి..

250 మందికి గాయాలు

ఇది సైనిక చర్య కాదు.. మారణహోమం అని ఖండించిన భారత్

రంజాన్ మాసంలో దాడి చేయడం పాక్ కిరాతక చర్య అని విమర్శ

పాక్‌ను జవాబుదారీ చేయాలని అంతర్జాతీయ సమాజానికి భారత్ పిలుపు



కాబూల్
ఆఫ్ఘనిస్థాన్ రాజధాని కాబూల్‌లోని ఒక ఆసుపత్రిపై పాకిస్థాన్ జరిపిన వైమానిక దాడులను భారత్ తీవ్రంగా ఖండించింది. ఈ దాడిలో 400 మందికి పైగా అమాయకులు ప్రాణాలు కోల్పోవడంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది.

మిగతా 2లో.

# ఆందోళనవద్దు

## 24 వేల మెట్రిక్ టన్నుల ఎల్పీజీ : సీఎం చంద్రబాబు



గ్యాస్ సరఫరాపై సీఎం చంద్రబాబు సమీక్ష

పైప్డ్ గ్యాస్ నెట్వర్క్‌ను విస్తృతం చేయాలని అధికారులకు ఆదేశం

సిలిండర్ల డెలివరీ సమయాన్ని 1.5 రోజులకు తగ్గించాలని సూచన

త్వరలో 'ఏపీ వన్' యాప్ ద్వారా పౌరసేవలు అందించేందుకు ప్రణాళిక

**అమరావతి, మార్చి 17( రిపబ్లిక్ న్యూస్) :**
రాష్ట్రంలో ప్రస్తుతం 15 రోజులకు సరిపడా ఎల్పిజి నిల్వలు ఉన్నాయని, ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రంలో ఎల్పిజి నిల్వలు, సరఫరా, సిలెండర్ల పంపిణీ, తదితర అంశాలపై రాష్ట్ర సచివాలయంలోని ఆర్‌టిజిఎస్ కేంద్రం నుంచి ఆయన అధికారులతో మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే వున్న నిల్వకు తోడు అదనంగా మరో 24 వేల టన్నుల ఎల్పిజి విశాఖలో అందుబాటులోకి వచ్చిందన్నారు.

మిగతా 2లో.



## దత్తత తీసుకున్నా..3 నెలల సెలవులు ఇవ్వాల్సిందే

పితృత్వ సెలవులపైనా నిర్ణయం తీసుకోవాల్సిందే

పిల్లల పెంపకంలో తండ్రులకు కూడా భాగస్వామ్యం

ప్రసూతి సెలవుల విచారణలో సుప్రీం కీలక ఆదేశాలు

**న్యూఢిల్లీ, మార్చి 17( రిపబ్లిక్ న్యూస్) :**
ప్రసూతి సెలవుల విషయంలో సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. మూడు నెలల కంటే ఎక్కువ వయసు ఉన్న బిడ్డను ఒక మహిళ దత్తత తీసుకుంటే.. ఆమెకు ప్రసూతి సెలవులను నిరాకరించడం సరికాదని తీర్పులో పేర్కొంది. ఆ బిడ్డ వయసుతో సంబంధం లేకుండా ఆ తల్లికి 12 వారాల సెలవు

మిగతా 2లో.







## సిట్‌కు డ్రగ్స్ కేసు

మొయినాబాద్ ఫామ్ హౌస్ డ్రగ్స్ కేసు.. సిట్ ఏర్పాటు

రెండు రోజుల క్రితం రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్‌పై ఈగల్ పోలీసుల దాడి

11 మందిని పరీక్షించగా ఆరుగురికి పాజిటివ్

పైలట్ రోహిత్ రెడ్డి, మరో ఇద్దరిని అరెస్టు చేసిన పోలీసులు

ఎనిమిది మందికి స్టేషన్ బెయిల్

ఈ కేసు దర్యాప్తు కోసం సీపీ సుధీర్ బాబు పర్యవేక్షణలో సిట్ ఏర్పాటు

2లో.

## మధ్యాహ్న భోజనం నాణ్యతపై విద్యార్థులతో ఆరా

పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి నారా లోకేశ్...

ఇటీవల మధ్యాహ్న భోజనం నాణ్యత బాగోలేదన్న ఆరోపణలు

మైలవరం పాఠశాలలో మంత్రి లోకేశ్ ఆకస్మిక తనిఖీ

విద్యార్థులతో కలిసి భోజనం చేసి నాణ్యత పరిశీలన

ఇప్పటికే హెడ్ మాస్టర్‌పై సస్పెన్షన్ వేటు వేసిన మంత్రి

2లో.



## దివ్యాంగులకు ఉగాది కానుక..

### ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణం..

నేడు 'దివ్యాంగ శక్తి' పథకం ప్రారంభం

సహాయకులకు 50 శాతం రాయితీ

రాష్ట్రవ్యాప్తంగా 11 లక్షల మందికిపైగా దివ్యాంగులకు లబ్ధి

దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణించనున్న చంద్రబాబు, పవన్



2లో.

## మైనారిటీలకు అండగా కూటమి ప్రభుత్వం

ఇమాములు, మౌజన్ లకు 24 గంటల వ్యవధిలో అకౌంట్లకు గౌరవ వేతనం జమ

చంద్రబాబు మైనారిటీ ల పక్షపాతి -హామీలను నెరవేర్చడమే లక్ష్యం

రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

6నెలల వేతనం రూ. 45 కోట్లు చెల్లింపుపై సీఎం కు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి ఫరూక్

**అమరావతి, మార్చి 17( రిపబ్లిక్ న్యూస్) :**
రాష్ట్రంలోని మైనారిటీల అభివృద్ధికి,సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కార్యాచరణ బద్ధంగా కృషి చేస్తున్నదని రాష్ట్ర

మిగతా 2లో.



## రాష్ట్రంలో విచ్చలవిడిగా డ్రగ్స్ దందా

పుట్టా మహేశ్ డ్రగ్స్ వ్యవహారం.. చంద్రబాబుపై జగన్ ఫైర్

పార్లమెంట్ చరిత్రలో డ్రగ్స్ తీసుకుంటూ దొరికిన తొలి ఎంపీ పుట్టా మహేశ్ అన్న జగన్

రాష్ట్రంలో డ్రగ్స్ దందా విచ్చలవిడిగా సాగుతోందని ఆరోపణ

కూటమి ప్రభుత్వానికి మిగిలింది రెండేళ్లేనని వ్యాఖ్య

మధ్యలో తాను పాదయాత్ర చేపడతానన్న జగన్

**అమరావతి, మార్చి 17( రిపబ్లిక్ న్యూస్) :**
కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పార్లమెంట్ చరిత్రలోనే డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడ్డ మొదటి ఎంపీ టీడీపీకి చెందిన పుట్టా మహేశ్ అని విమర్శించారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై ముఖ్యమంత్రి

మిగతా 2లో.



## డ్రగ్స్ టెస్టులకు రేవంత్ రెడ్డి సిద్ధం

కేసీఆర్, కేటీఆర్ వస్తారా?: మహేశ్ కుమార్ గౌడ్ సవాల్

తెలంగాణ రాజకీయాల్లో కలకలం రేపుతున్న డ్రగ్స్ వ్యవహారం

డ్రగ్స్ విచ్చలవిడిగా దొరకడానికి బీఆర్ఎస్ పాలనే కారణమన్న మహేశ్ గౌడ్

ప్రజాప్రతినిధులందరూ డ్రగ్స్ పరీక్షలు చేయించుకోవాలని వ్యాఖ్య

ఫామ్‌హౌస్‌లో పట్టుబడింది మీ నాయకుడు కాదా? అని ప్రశ్న

2లో.



## జగన్ చిత్తశుద్ధి నిరూపించుకోవాలి



2లో.

ఈవీఎంలు మార్చేశారని దొంగ ఏడుపులు ఏడ్చారు కదా..సీఈసీ జ్ఞానేశ్వర్‌పై అభిశంసన తీర్మానానికి మద్దతివ్వండి జగన్‌కు షర్మిల సవాల్

విజయనగరంలో ఏపీసీసీ అధ్యక్షురాలి వ్యాఖ్యలు

మోదీకి దత్తపుత్రుడు కాదని నిరూపించుకోవాలని జగన్‌పై విమర్శలు

## రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం

### ఏపీఈడీబీ కార్యాలయ ప్రారంభోత్సవంలో లోకేశ్



**మంగళగిరి, మార్చి 17( రిపబ్లిక్ న్యూస్)**
:రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే మన ఏకైక లక్ష్యం కావాలని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఆమేరకు పరిశ్రమల స్థాపన ద్వారా ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తున్నామని అన్నారు. మంగళగిరి సమీపంలోని చినకాకానిలో మయూరి టెక్ పార్క్ భవనంలో ఏర్పాటుచేసిన ఏపీ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు నూతన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడి ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. గత ప్రభుత్వం ఏపీఈడీబీని నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం 20 నెలల కాలంలోనే పెద్దఎత్తున పెట్టుబడులు సాధించిందని లోకేశ్ అన్నారు. దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వచ్చాయని చెప్పారు

మిగతా 2లో.

# రాష్ట్రంలో విచ్చలవిడిగా డ్రగ్స్ దందా

**మొదటిపేజీ తరువాయి**

చంద్రబాబు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్లే రాష్ట్రంలో డ్రగ్స్ దందా విచ్చలవిడిగా సాగుతోందని మండిపడ్డారు.బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి కుమారుడు పట్టుబడినప్పుడు కూడా ప్రభుత్వం మౌనంగా ఉండిపోయిందని జగన్ దుయ్యబట్టారు. కేవలం డ్రగ్స్ మాత్రమే కాకుండా, మహిళలపై జరుగుతున్న దాడుల విషయంలోనూ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శించారు. కోనేటి ఆదిమూలం వంటి వారు మహిళలపై లైంగిక దాడులకు పాల్పడినా, కూన రవికుమార్ వంటి వారు వేధింపులకు దిగినా చర్యలు లేవని, కేవలం కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని ఫైర్ అయ్యారు.
చంద్రబాబు మైండ్‌సెట్ వల్లే రాష్ట్రంలో ఇన్ని అరాచకాలు జరుగుతున్నాయని జగన్ దుయ్యబట్టారు. తప్పు చేసిన వాళ్లపై చంద్రబాబు చర్యలు తీసుకోలేదని... అందుకే దురాగతాలు పెరుగుతున్నాయని విమర్శించారు. "అమ్మాయిలకు ముద్దైనా పెట్టాలి, కడుపైనా చేయాలి" అని బాలకృష్ణ వ్యాఖ్యలు చేశారని, గతంలో చంద్రబాబు కూడా కొన్ని వ్యాఖ్యలు చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయ్యాయని, ఇక మిగిలింది కేవలం రెండేళ్లేనని, చివరి ఏడాది ఎన్నికలు జరుగుతాయని జగన్ అన్నారు. ఈ మధ్యలో తాను పాదయాత్ర కూడా చేపడతానని తెలిపారు. 'జగన్ 2.౦' లో కార్యకర్తలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తానని, వారి ద్వారానే ప్రజలకు మరింత చేరువవుతామని స్పష్టం చేశారు.

# మైనారిటీలకు అండగా కూటమి ప్రభుత్వం

**మొదటిపేజీ తరువాయి**

న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.మైనారిటీలకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చడమే లక్ష్యంగా కూటమి ముందుకెళుతున్నదని మంగళవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.రంజాన్ పర్వదినానికి రెండు రోజులు ముందే రాష్ట్రంలోని ఇమాములు, మౌజన్ లకు ఒకేసారి 6 నెలల గౌరవ వేతనం చెల్లించేందుకు ప్రభుత్వం రూ. 45 కోట్లు విడుదల చేయడమే కాకుండా, కేవలం 24 గంటల లోపలే ఆ మొత్తాన్ని వారి అకౌంట్లకు జమ చేయడం జరిగిందని మంత్రి ఫరూక్ తెలిపారు. విజయవాడ ఏ- కన్వెన్షన్ సెంటర్ లో 16వ తేది సాయంత్రం జరిగిన రాష్ట్రస్థాయి ఇఫ్తార్ విందులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఇమాములు,మౌజన్ల గౌరవ వేతనం నిమిత్తం రూ.45 కోట్లు విడుదల చేస్తున్నట్లు వెల్లడించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు.ఇఫ్తార్ విందులో సీఎం చంద్రబాబు హామీ ఇచ్చిన కొన్ని గంటల్లోనే నిధుల విడుదల చేస్తూ అదే రోజు రాత్రే మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి సిహెచ్ శ్రీధర్ జీవో జారీ చేశారని మంత్రి వెల్లడించారు. ఒకేసారి గత ఆరు నెలల బకాయిలను రంజాన్ సందర్భంగా ఒకేసారి కూటమి ప్రభుత్వం విడుదల చేసిందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 10,000 మంది ఇమామ్‌లు, మౌజన్‌ల ఖాతాల్లోకి నేరుగా నగదు జమ ప్రక్రియ ను 24 గంటల పూర్తి చేయడం కూడా జరిగిందని కూడా మంత్రి తెలిపారు.ఇందులో భాగంగా 5,000 మంది ఇమామ్‌లకు ఆరు నెలల వేతనం కింద రూ.30 కోట్ల చెల్లింపులు,5,000 మంది మౌజన్లకు ఆరు నెలల వేతనం కింద రూ.15 కోట్లు మొత్తాన్ని వారి అకౌంట్లకు జమ చేయడం జరిగిందన్నారు. మైనారిటీల పక్షపాతిగా సీఎం చంద్రబాబు వారి సంక్షేమం, అభివృద్ధి కోసం 24 గంటలు కృషి చేస్తున్నారని అన్నారు. రంజాన్ పర్వదినానికి రెండు రోజుల ముందే ఇమాములు, మౌజన్ లకు రూ. 45 కోట్లు మొత్తాన్ని గౌరవ వేతనం చెల్లింపు పట్ల రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీల తరఫున సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.మైనారిటీల పట్ల కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నిటినీ నెరవేర్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని, మైనారిటీల పక్షపాత ప్రభుత్వంగా వారి సంక్షేమానికి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందని మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ స్పష్టం చేశారు.

## జగన్ చిత్తశుద్ధి నిరూపించుకోవాలి

**అమరావతి, మార్చి 17( రిపబ్లిక్ న్యూస్) :**

ఆంధ్రప్రదేశ్ ప్రజల సమస్యలపై జగన్‌కు నిజంగా చిత్తశుద్ధి ఉంటే, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్వర్‌పై 'ఇండియా' కూటమి ప్రతిపాదించిన అభిశంసన తీర్మానానికి మద్దతు ఇవ్వాలని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సవాల్ విసిరారు. విజయనగరం జిల్లా జామిలో పర్యటించిన ఆమె, ఈ మేరకు వైసీపీ అధినేత జగన్ ను డిమాండ్ చేశారు.ఎన్నికల్లో ఈవీఎంలు మార్చేశారంటూ వైసీపీ నేతలు ఇప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, దానిపై నిజాయతీ ఉంటే తమ ఎంపీలతో అభిశంసన తీర్మానంపై సంతకాలు చేయించాలని షర్మిల అన్నారు. "రాష్ట్రంలో ఈవీఎంలు మారిపోయాయని దొంగ ఏడుపులు ఏడ్చారు కదా. జగన్‌కు చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఇండియా కూటమి పెట్టే తీర్మానానికి మద్దతు ప్రకటించాలి. మోదీకి దత్తపుత్రుడు కాదని నిరూపించుకోవాలి" అని ఆమె తీవ్ర వ్యాఖ్యలు చేశారు.
ప్రధాని మోదీ ఎన్నికల సంఘాన్ని తన గుప్పిట్లో పెట్టుకున్నారని, రాజ్యాంగ విరుద్ధంగా నడిపిస్తున్నారని షర్మిల ఆరోపించారు. జగన్‌కు నిజంగా ధైర్యం ఉంటే, వైసీపీ ఎంపీల మద్దతును వెంటనే ప్రకటించాలని ఆమె స్పష్టం చేశారు.

# సిట్ కు డ్రగ్స్ కేసు

**హైదరాబాద్,మార్చి 17( రిపబ్లిక్ న్యూస్) :**

రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లోని బీఆర్ఎస్ నేత పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్ డ్రగ్స్ కేసులో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్‌ను ఏర్పాటు చేసింది. దీనికి చేవెళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్ నేతృత్వం వహిస్తారని స్పష్టం చేసింది. ఈ మేరకు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్‌లో జరిగిన పార్టీ వ్యవహారంపై సిట్ విచారణ చేయనుంది. దుబాయ్ లింకులు, డ్రగ్స్ దందా, నమిత్ శర్మ రియల్ వ్యాపారాలు తదితర అంశాలపై సిట్ విచారణ జరపనుంది. ఈ డ్రగ్స్ కేసులో వీటిని ఎక్కడి నుంచి తీసుకు వచ్చారు? ఈ పార్టీలో పాల్గొనేందుకు వచ్చిన వ్యాపారులు ఎవరు? వారికి మీకు ఉన్నా లింకులు, దుబాయ్ లింకులు తదితర అంశాలపై పలు కోణాల్లో విషయాలను రాబట్టేందుకు ఈ సిట్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ వ్యవహారంలో పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి ప్రభుత్వానికి సిట్ నివేదికను అందించనుంది. మొయినాబాద్‌లోని పైలట్ రోహిత్ రెడ్డికి చెందిన ఫామ్ హౌస్‌పై ఆదివారం పోలీసులు అకస్మికంగా దాడి చేశారు. ఈ సమయంలో న్యూఢిల్లీకి చెందిన నమిత్ శర్మ.. కాల్పులు జరిపారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు.. వారిని చుట్టిముట్టారు. ఈ సందర్భంగా 11 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరికి డ్రగ్స్ టెస్ట్ నిర్వహించారు. వారిలో పలువురికి పాజిటివ్ వచ్చింది. వారిలో ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ సైతం ఉన్నారు. ఆయనకు కూడా డ్రగ్స్ పరీక్షల్లో పాజిటివ్ వచ్చింది. అలాగే పైలట్ రోహిత్ రెడ్డికి పాజిటివ్ వచ్చింది. ఈ నేపథ్యంలో వీరిద్దరికి వారి వారి పార్టీల నుంచి నోటీసులు అందాయి. ఈ ఘటనపై వివరణ ఇవ్వాలంటూ వారికి ఆయా పార్టీలు స్పష్టం చేశాయి. అప్పటి వరకు పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉండాలంటూ ఆ నోటీసుల్లో పేర్కొన్నాయి.

## దత్తత తీసుకున్నా..

# 3 నెలల సెలవులు ఇవ్వాల్సిందే

**మొదటిపేజీ తరువాయి**

పొందడానికి అర్హత ఉంటుందని స్పష్టం చేసింది. దత్తత వంటి మార్గాల్లో కుటుంబాన్ని ఏర్పాటు చేసుకోవడం చట్టబద్ధమేనని వ్యాఖ్యానించింది. దత్తత తీసుకున్న బిడ్డకు కన్నబిడ్డకు మధ్య ఎలాంటి వ్యత్యాసం ఉండదు. ప్రసూతి సంరక్షణ కనీస హక్కు అని పేర్కొంది. మెటర్నిటీ బెనిఫిట్ యాక్ట్ ప్రకారం.. 3 నెలల కంటే తక్కువ వయసు ఉన్న బిడ్డను దత్తత తీసుకునే మహిళా ఉద్యోగులు 12 వారాలు వేతనంతో కూడిన ప్రసూతి సెలవు తీసుకోవడానికి అర్హత ఉంది. ఈ క్రమంలో పితృత్వ సెలవులపై ప్రత్యేక చట్టం తీసుకురావాలని కేంద్రానికి సుప్రీంకోర్టు తాజాగా సూచించింది. పిల్లలు, వారి తల్లిదండ్రుల అవసరాలకు అనుగుణంగా సెలవులను నిర్ణయించాలని పేర్కొంది. మాతృత్వ సెలవులపై కేసులో విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు మంగళవారం పితృత్వ సెలవులపై కూడా పలు కీలక వ్యాఖ్యలు చేసింది. తండ్రులకు కూడా సెలవులు ఉండాల్సిందేనని సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. పిల్లల పెంపకం కేవలం తల్లి బాధ్యత మాత్రమే కాదని పేర్కొంది. తండ్రికి కూడా సమాన బాధ్యత ఉంటుందని తెలిపింది. మాతృత్వ సెలవుల తరహాలోనే.. వేతనంతో కూడిన పితృత్వ సెలవులు కల్పించాలని సూచించింది. పని ప్రదేశాల్లో మహిళలపై వివక్ష తగ్గాలంటే ఇలాంటి చట్టాలు అవసరమని సుప్రీంకోర్టు పేర్కొంది. పితృత్వ సెలవులు ప్రైవేట్ రంగంలోనూ అమలు చేసేలా నిబంధనలు రూపొందించాలని కేంద్రానికి సూచించింది. పిల్లల ఎదుగుదలలో తండ్రి పాత్రను గుర్తించాల్సిన సమయం ఆసన్నమైందని సుప్రీంకోర్టు ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. ఇక మూడు నెలలలోపు వయసున్న పిల్లల్ని దత్తత తీసుకున్న మహిళలకు మాత్రమే 12 వారాల మాతృత్వ సెలవులను కేటాయించడం సరికాదని కూడా సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ఈ మేరకు సోషల్ సెక్యూరిటీ కోడ్-2020లోని నిబంధనలు రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంది. దత్తత తీసుకున్న పిల్లల వయసుతో సంబంధం లేకుండా తల్లులకు 12 వారాల మాతృత్వ సెలవులు మంజూరు చేయాలని స్పష్టం చేసింది.

# కాబూల్ ఆసుపత్రిపై పాక్ దాడి..

**మొదటిపేజీ తరువాయి**

ఇది సైనిక చర్య ముసుగులో జరిగిన మారణహోమం అని, పాకిస్థాన్ చర్య క్షమించరానిదని మండిపడింది.
తాలిబన్ ప్రభుత్వ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం రాత్రి 9 గంటల సమయంలో కాబూల్‌లోని 2,000 పడకల సామర్థ్యం గల 'ఉమిద్ అడిక్షన్ ట్రీట్‌మెంట్ హాస్పిటల్'పై పాక్ వైమానిక దాడులు జరిపింది. ఈ ఘటనలో 400 మందికి పైగా మరణించగా, మరో 250 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ దాడిపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ (వీజూూ) తీవ్రంగా స్పందించింది. "ఇది పిరికిపంద చర్య, క్షమించరాని హింస. సైనిక లక్ష్యం కాని ఒక వైద్య సదుపాయంపై దాడి చేసి ఇంత మంది పౌరుల ప్రాణాలను తీయడాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ సమర్థించలేం. పాకిస్థాన్ ఇప్పుడు ఒక మారణకాండకు సైనిక చర్య అని పేరు పెట్టే ప్రయత్నం చేస్తోంది" అని తన ప్రకటనలో



పేర్కొంది.పాక్ చేపట్టిన ఈ దుశ్చర్య ఆఫ్ఘనిస్థాన్ సార్వభౌమాధికారంపై జరిగిన దారుణమైన దాడి అని, ఇది ప్రాంతీయ శాంతి, స్థిరత్వానికి ప్రత్యక్ష ముప్పు అని భారత్ స్పష్టం చేసింది. తన అంతర్గత వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి సరిహద్దుల ఆవల హింసకు పాల్పడటం పాకిస్థాన్‌కు అలవాటుగా మారిందని, దాని బాధ్యతారహిత ప్రవర్తనకు ఇది నిదర్శనమని విమర్శించింది.
ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు శాంతి, కరుణకు ప్రతీకగా భావించే పవిత్ర రంజాన్ మాసంలో ఈ దాడికి పాల్పడటం మరింత హేయమైన చర్య అని భారత్ పేర్కొంది. "ఒక ఆసుపత్రిని, అక్కడి రోగులను లక్ష్యంగా చేసుకోవడాన్ని ఏ మతం, ఏ చట్టం, ఏ నైతికత సమర్థించదు" అని వ్యాఖ్యానించింది. ఈ నేరపూరిత చర్యకు పాల్పడిన వారిని అంతర్జాతీయ సమాజం జవాబుదారీ చేయాలని, ఆఫ్ఘన్ పౌరులపై పాక్ చేస్తున్న దాడులను తక్షణమే ఆపాలని భారత్ పిలుపునిచ్చింది.
ఈ విషాద సమయంలో ఆఫ్ఘనిస్థాన్ ప్రజలకు భారత్ సంఘీభావం ప్రకటించింది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించింది. ఆఫ్ఘనిస్థాన్ సార్వభౌమాధికారానికి, ప్రాదేశిక సమగ్రతకు తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపింది.

# దివ్యాంగులకు ఉగాది కానుక..

## ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణం..

**అమరావతి, మార్చి 17( రిపబ్లిక్ న్యూస్) :**

ప్రయాణ సౌకర్యం కల్పించే 'దివ్యాంగ శక్తి' పథకాన్ని సీఎం చంద్రబాబు నాయుడు రేపు (మంగళవారం) మంగళగిరిలో లాంఛనంగా ప్రారంభించనున్నారు. గతేడాది డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఇచ్చిన హామీని ప్రభుత్వం ఇప్పుడు నెరవేరుస్తోంది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రితో పాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ హాజరుకానున్నారు.ఈ పథకం ద్వారా 40 శాతానికి పైగా వైకల్యం ఉన్న దివ్యాంగులు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు. వారితో పాటు ప్రయాణించే సహాయకులకు టిక్కెట్‌లో 50 శాతం రాయితీ లభిస్తుంది. గతంలో పరిమిత వర్గాలకే వర్తించిన ఈ సౌకర్యాన్ని ఇప్పుడు 4 నుంచి 21 కేటగిరీల దివ్యాంగులకు విస్తరించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 11.16 లక్షల మంది దివ్యాంగులు, వారి సహాయకులతో కలిపి మొత్తం 12.76 లక్షల మందికి ప్రయోజనం చేకూరనుంది. పథకం అమలు కోసం ప్రభుత్వం ఏటా రూ.207 కోట్లను ఆర్టీసీకి చెల్లించనుంది. మహిళల కోసం ఉద్దేశించిన 'స్త్రీ శక్తి' బస్సుల్లో కూడా దివ్యాంగులు ఉచితంగా ప్రయాణించేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది.మంగళగిరిలో పథకాన్ని ప్రారంభించిన అనంతరం సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్, మాధవ్ తదితరులు దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణిస్తారు. ప్రయాణం ముగిశాక ముఖ్యమంత్రి వారి కోసం ప్రత్యేకంగా ఆత్మీయ విందు ఏర్పాటు చేయనున్నారు. ఇదే సమయంలో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లోనూ స్థానిక ఎమ్మెల్యేలు 'దివ్యాంగ శక్తి' కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. వారు కూడా దివ్యాంగులతో కలిసి బస్సులో ప్రయాణించి, అనంతరం వారితో కలిసి భోజనం చేస్తారు.ఇప్పటికే ప్రభుత్వం మహిళల కోసం అమలు చేస్తున్న 'స్త్రీ శక్తి' పథకం విజయవంతంగా కొనసాగుతోందని, ఈ పథకం ద్వారా మహిళలు ఇప్పటివరకు 52 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు చేశారని ప్రభుత్వం తెలిపింది. ఈ పథకం కోసం రూ. 1,826 కోట్లకు పైగా ఖర్చును భరిస్తున్నట్లు పేర్కొంది. ఇప్పుడు 'దివ్యాంగ శక్తి' ద్వారా మరో కీలక వర్గానికి భరోసా కల్పిస్తోంది.

# ఆందోళనవద్దు



**మొదటిపేజీ తరువాయి**

ప్రస్తుతం రాష్ట్రంలో ఎల్‌పిజి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులూ లేవన్నారు. ఇకెవైసి, ఓటీపీల సాయంతో గ్యాస్ సిలెండర్లను బ్లాక్ మార్కెట్‌కు తరలిపోకుండా, ప్రజలకు ఇబ్బందులు లేకుండా పంపిణీ చేయాలని ఆదేశించారు. గ్యాస్ కంపెనీలు స్వల్ప కాలికంగా ఉత్పత్తి పెంచటంతో పాటు పంపిణీ మెరుగ్గా ఉండేలా చూడాలన్నారు. ప్రత్యేకించి గ్యాస్ సిలెండర్ల డెలివరీ సమయాన్ని 1.5 రోజులకు కుదించాలని అన్నారు. ఆసుపత్రులు, హాస్టళ్లు, దేవాలయాలకు ఎలాంటి కొరతా లేకుండా చర్యలు చేపట్టాలని సూ చించారు. అలాగే ప్రజలకు తక్షణం అందుబాటులోకి వచ్చే ప్రత్యామ్నాయాలపైనా అధ్యయనం చేయాలన్నారు. రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న సహజ వాయువును పైప్డ్ నెట్‌వర్క్ ద్వారా ప్రజలకు సరఫరా చేసే అంశంపై దష్టి పెట్టాలని సూచించారు. కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్, పైప్డ్ నేచురల్ గ్యాస్ వినియోగాన్ని గరిష్టంగా పెంచేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని చెప్పారు. పైప్డ్ గ్యాస్ సరఫరాకు సంబంధించి తక్షణం చేయగలమన్న అంశంపై యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని సూచించారు. అధికారులు మాట్లాడుతూ ప్రస్తుతం సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌తో ఏజీ అండ్ పీ, భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్, జీజీపీఎల్, ఐఓసీఎల్, మెఘా గ్యాస్ లు సహజ వాయువును సరఫరా చేస్తున్నాయని వివ రించారు. 198 సీఎన్‌జి స్టేషన్ల ద్వారా ఈ సరఫరా జరుగుతోందని తెలిపారు. 1.68 లక్షల డొమెస్టిక్ కనెక్షన్లు ఇచ్చేలా మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలియచేశారు. దీనిపై స్పందించిన ఆ నెట్‌వర్క్‌లను మరింత విస్తతం చేయాలని దిశానిర్దేశం చేశారు.

### త్వరలో ఎపి వన్ యాప్

ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై వాహనదారులను సెన్సిటైజ్ చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. సిటిజన్ సేఫ్టీ అవేర్‌నెస్‌లో వారికి సంక్షిప్త సమాచారాన్ని పంపించాలని అన్నారు. విద్యుత్ బిల్లుల చెల్లింపు లింక్‌ను యాప్ ద్వారా లేదా వాట్సప్ గవర్నెన్సు ద్వారా వినియోగదారులు చెల్లించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. దీనికి సంబంధించి రూపొందిస్తున్న ఏపీ వన్ యాప్‌ను త్వరితగతిన అందుబాటులోకి తేవాలన్నారు. ఈ సమీక్షలో సీఎస్ సాయి ప్రసాద్, ఐఅండ్ఐ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కష్ణబాబు, పంచాయితీరాజ్, పురపాలక శాఖల ముఖ్య కార్యదర్శులు శశిభూషణ్ కుమార్, సురేశ్ కుమార్, దేవాదాయశాఖ కార్యదర్శి హరి జవహర్ లాల్, వివిధ పెట్రోలియం కంపెనీలు, గెయిల్, ఓఎన్జీసీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి**

గూగుల్, ఆర్సెలార్ మిత్తల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఏపీని ఎంచుకున్నాయన్నారు. ఇప్పుడు వేగాన్ని మరింత పెంచాల్సిన అవసరముందని చెప్పారు. ఉద్యోగాల కల్పనే సింగిల్ ఎజెండాగా ఉండాలని మంత్రి సూచించారు. నూతన పెట్టుబడులు ఆకర్షించడంతో పాటు ఇప్పటికే ఒప్పందాలు కుదుర్చుకున్న ప్రాజెక్టుల గ్రౌండింగ్ మన ప్రధాన లక్ష్యం కావాలని దిశానిర్దేశర చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, సీనియర్ ఐఏఎస్ అధికారి ఎంటీ కృష్ణబాబు, పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్, ఏపీఈడీబీ సీఈవో సాయికాంత్ వర్మ, ఏపీఐఐసీ వైస్ ఛైర్మన్, ఎండీ అభిషిక్త్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం నాణ్యతపై విద్యార్థులతో ఆరా

మధ్యాహ్న భోజనం నాణ్యత బాగోలేదన్న ఆరోపణల నేపథ్యంలో, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రంగంలోకి దిగారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరంలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేసి, ఆహార నాణ్యతను స్వయంగా పరిశీలించారు.
మంగళవారం నాడు మైలవరంలోని తారకరామా నగర్ మండల పరిషత్ పాఠశాలకు లోకేశ్ ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా వెళ్లారు. "భోజనం ఎలా ఉంది? రోజూ ఇలాగే ఉంటుందా లేక ఈ ఒక్కరోజే బాగుందా?" అని విద్యార్థులను ఆప్యాయంగా పలకరిస్తూ అడిగారు. భోజనం బాగుందని విద్యార్థులు చెప్పడంతో, వారితోపాటే కూర్చుని మంత్రి భోజనం చేశారు.
ఇటీవల ఇదే పాఠశాలలో మధ్యాహ్న భోజనం నాణ్యతపై విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై అప్పుడే స్పందించిన మంత్రి.. బాధ్యులైన హెడ్ మాస్టర్‌ను సస్పెండ్ చేయడంతో పాటు, వంట ఏజెన్సీని కూడా తొలగించారు. భవిష్యత్తులో విద్యార్థుల భోజనం విషయంలో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.



పాఠశాల స్థితిగతులపై ఎంఈవో, హెడ్‌మాస్టర్‌తో సమీక్ష నిర్వహించారు. అనంతరం, నారా లోకేశ్ సమీపంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని కూడా సందర్శించి చిన్నారులతో ముచ్చటించారు. మంత్రి పర్యటన గురించి స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ సహా ఉన్నతాధికారులకు కూడా సమాచారం లేకపోవడంతో, విషయం తెలిసి వారంతా హుటాహుటిన పాఠశాలకు చేరుకున్నారు.

# ఏపీ ఈఏపీసెట్ దరఖాస్తులకు గడువు పొడిగింపు

**అమరావతి, మార్చి 17( రిపబ్లిక్ న్యూస్) :**

ఆంధ్రప్రదేశ్‌లో ఇంజినీరింగ్, వ్యవసాయం, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఏపీ ఈఏపీసెట్-2026 దరఖాస్తు గడువును అధికారులు పొడిగించారు. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని విద్యార్థులకు ఇది ఊరటనిచ్చే వార్త. ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా ఈ నెల 24 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని సెట్ కన్వీనర్ మోహనరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల సౌలభ్యం కోసం వివిధ దశల్లో ఆలస్య రుసుముతో కూడా దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కల్పించారు. రూ.1,000 ఆలస్య రుసుముతో మార్చి 28 వరకు, రూ.2,000 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 1 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే, రూ.4,000 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 6 వరకు, రూ.10,000 ఆలస్య రుసుముతో ఏప్రిల్ 10వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఆయన వివరించారు.దరఖాస్తు ప్రక్రియ పూర్తయిన తర్వాత, అప్లికేషన్ ఫారమ్‌లో ఏవైనా తప్పులు ఉంటే వాటిని సరిచేసుకునేందుకు ఏప్రిల్ 11 నుంచి 13 వరకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు పూర్తి వివరాలు, దరఖాస్తు ప్రక్రియ కోసం అధికారిక వెబ్‌సైట్ cets.apsche.ap.gov.in/eapcet ను సందర్శించాలని కన్వీనర్ సూచించారు. గడువు పొడిగింపును సద్వినియోగం చేసుకుని విద్యార్థులు త్వరగా దరఖాస్తు చేసుకోవాలని అధికారులు కోరారు.

# దాడి చేసిన వారిని వదిలి బాధితులపైనే కేసులా

- పోలీసుల తీరుపై ఎంపీ గురుమూర్తి ఆగ్రహం..
- మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యపై కేసు నమోదు,
వైసీపీ ప్రజాప్రతినిధుల అరెస్టు దుర్మార్గం..
- తిరుపతిలో వైసీపీ మహిళా నాయకుల అరెస్టు సిగ్గుచేటు..
- అందరం అండగా ఉంటాం
- పార్టీ నుంచి న్యాయ సహాయం అందిస్తాం.. : మద్దిల గురుమూర్తి



**ఏపీ బ్యూరో, మార్చి 17 - (రిపబ్లిక్ న్యూస్) -**
తిరుపతి, సూళ్లూరుపేట నియోజకవర్గాల పరిధిలో సోమవారం పోలీసులు నమోదు చేసిన అక్రమ కేసులపై తిరుపతి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మద్దిల గురుమూర్తి మంగళవారం ఢిల్లీ నుంచి స్పందించారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో పాల్గొనేందుకు ఢిల్లీలో ఉన్న ఆయన ఈ ఘటనలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతిలో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కార్యకర్తలపై అధికార పార్టీకి చెందిన వ్యక్తులపై దాడి చేశారు. దాడి చేసిన వారిని వదిలిపెట్టి, దాడిలో గాయపడిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కార్యకర్తలపైనే అట్రాసిటీ కేసులు నమోదు చేసి అరెస్టు చేయడం అన్యాయమని పేర్కొన్నారు. చట్టాన్ని వక్రీకరించి రాజకీయ కక్ష సాధింపులకు ఉపయోగించడం తగదన్నారు. అలాగే సూళ్లూరుపేట నియోజకవర్గంలోని పెళ్లకూరు మండల కేంద్రమైన కలవకూరు గ్రామంలో ఇసుక అక్రమ రవాణా విషయమై ప్రశ్నించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్యపై అక్రమ కేసు నమోదు చేయడం, మాజీ డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యులు, గ్రామానికి చెందిన మరికొంత మంది నాయకులపై అక్రమ కేసులు నమోదు చేసి రిమాండ్‌కు పంపడం దుర్మార్గమని ఎంపీ గురుమూర్తి మండిపడ్డారు. పోలీసుల వ్యవహారశైలిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకుల మన్ననలు పొందేందుకు అక్రమ కేసులు బనాయించి వేధించే ఏ అధికారిని కూడా వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు.
అన్యాయంగా నమోదు చేసిన అక్రమ కేసులను ఏ మాత్రం ఉపేక్షించబోమని, న్యాయస్థానాల ద్వారా తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. నిజంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ జరిగే సంఘటనల్లో బాధితులకు న్యాయం చేయడంలో విఫలమవుతూ, రాజకీయ కక్ష సాధింపుల కోసం చట్టాన్ని దుర్వినియోగం చేయడం దురదృష్టకరమని ఎంపీ గురుమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ కేసుల్లో అరెస్టు ఆయిన వారికి పార్టీతోపాటు తామందరం అండగా ఉంటామని, పార్టీ న్యాయ విభాగం తరపున న్యాయ సహాయం అందిస్తామని, ఈ కష్ట సమయంలో వారి కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఆయన కోరారు.

# తహసిల్దార్ చే గ్యాస్ గోడౌన్ తనిఖీ



**చౌడేపల్లి ప్రతినిధి మార్చి 17 రిపబ్లిక్ న్యూస్**
స్థానిక శబరిష్ గ్యాస్ ఏజెన్సీ యొక్క కార్యాలయం గోడౌన్లను తహసిల్దార్ పార్వతి తనిఖీ చేశారు పశ్చిమ ఆసియాలో యుద్ధం నేపథ్యంలో గ్యాస్ కొరత ఉందన్న అపోహలు నేపథ్యంలో తాసిల్దార్ పార్వతి తనిఖీ చేశారు గ్యాస్ కొరత లేదని బుక్ చేసుకున్న వారికి అందరికీ చేరుతుందని ఈ సందర్భంగా ఆమె అన్నారు. ప్రభుత్వం ఎక్కడ గ్యాస్ కొరత లేకుండా చూస్తుందని ఏజెన్సీ వారు గ్యాస్ వినియోగదారులకు అధిక ధరలకు విక్రయించకుండా సకాలంలో అందించాలని సూచించారు.ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా కార్యక్రమాలు జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు అనంతరం గోడౌన్ లోని గ్యాస్ సిలిండర్లను అదేవిధంగా రికార్డులను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో శబరీష్ గ్యాస్ ఏజెన్సీస్ ప్రొప్రైటర్ విజయలాపురం మోహన్ బాబు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# వేలంపాట ద్వారా 24,10,000 ఆదాయం




**చౌడేపల్లి ప్రతినిధి మార్చి 17 రిపబ్లిక్ న్యూస్**
శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో నిర్వహించిన వేలంపాట ద్వారా రూ 24,10,000లు ఆదాయంగా సమకూరిందని ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం తెలిపారు. మంగళవారం కొండపై 5 వనరులకు గాను నిర్వహించిన వేలంపాటలో అమ్మవారి ఆలయం ముందు పెద్ద భోగము మొక్కుబడి రుసుము నిర్వహించుకును హక్కును సోమశేఖర్ హెచ్చుగా పాడి పాటను దక్కించుకున్నట్లు ఆయన వివరించారు. తక్కిన నాలుగు వనరులు సరైన వేలంపాట రానందున వాయిదా వేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ శశి కుమార్, ఆలయ ,అధికార, అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

# విజిబుల్ పోలీసింగ్‌తో ప్రజల భద్రతకు భరోసా

**విజిబుల్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని జిల్లా పోలీసులకు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్ ఆదేశించారు.**







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 17)**
కర్నూలు జిల్లాలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు "విజిబుల్ పోలీసింగ్" కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీసులు ప్రజలకు మరింత చేరువవుతూ, నేరాల నియంత్రణతో పాటు రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తున్నారు.

**వాహనాల తనిఖీలు**
అనుమానాస్పద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ముఖ్యంగా నిషేధిత వస్తువులు, గంజాయి వంటి వాటి అక్రమ రవాణాను అరికట్టేందుకు గట్టి చర్యలు తీసుకుంటున్నారు.

**సైబర్ నేరాలపై అవగాహన**
ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా ఉండేందుకు అవసరమైన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నారు. తెలియని లింకులను క్లిక్ చేయవద్దని, వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవద్దని సూచిస్తున్నారు.

**రహదారి భద్రత నిబంధనలు**
ప్రమాదాలను నివారించేందుకు రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవర్లు సీటు బెల్ట్ ధరించాలని సూచిస్తున్నారు.

**నిబంధనల ఉల్లంఘనలపై చర్యలు**
మైనర్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. అలాగే ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకున్నా చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

**ప్రజలకు సూచనలు**
ప్రజలు భద్రతకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఎదుర్కొంటే వెంటనే స్థానిక పోలీసులకు గాని, డయల్ 112 లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# పరీక్షల ఒత్తిడితో బాలిక మృతి

## తల్లి మందలింపుతో మనస్థాపానికి గురైన విద్యార్థి



**రిపబ్లిక్ క్రైమ్, మార్చి 17, కంబదూరు**
అనంతపురం జిల్లా కంబదూరు మండల కేంద్రంలోని గుండ్లపల్లి కాలనీలో విషాద ఘటన చోటుచేసుకుంది. పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని తల్లి సూచనలు చేసిన నేపథ్యంలో మనస్తాపానికి గురైన బాలిక ఐరన్ మాత్రలు మింగి మృతి చెందిన ఘటన కలకలం రేపుతోంది.
స్థానికంగా నివసిస్తున్న మైథిలి (10వ తరగతి విద్యార్థిని) రాబోయే పరీక్షలకు సిద్ధమవుతోంది. ఈ క్రమంలో శనివారం ఆమె తల్లి చదువుపై దృష్టి పెట్టి మంచి మార్కులు సాధించాలని సూచించినట్లు సమాచారం. అయితే ఆ మాటలను తీవ్రంగా తీసుకున్న మైథిలి మనస్తాపానికి గురైంది.ఆ తర్వాత ఇంట్లో ఉన్న ఐరన్ మాత్రలను మింగి ఆమె అపస్మారక స్థితికి చేరుకోగా, కుటుంబ సభ్యులు వెంటనే అనంతపురంలోని ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బాలిక మృతి చెందినట్లు సమాచారం.
ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు స్థానిక ఎస్ఐ లోకేష్ కుమార్ తెలిపారు.విద్యార్థులు చిన్న విషయాలకు మనస్తాపానికి గురికాకుండా ధైర్యంగా ఎదుర్కోవాలని, ఆత్మహత్యలు సమస్యలకు పరిష్కారం కాదని ఎస్ఐ సూచించారు. పరీక్షల ఒత్తిడి నేపథ్యంలో విద్యార్థులు మానసికంగా దృఢంగా ఉండేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# ఈతకెళ్లి జవాన్ ఆంజనేయులు మృతి

**గుత్తి మార్చి 17(రిపబ్లిక్ న్యూస్ )**
గుత్తి మండలం శ్రీపురం గ్రామం వెంకటేష్ లక్ష్మీదేవి దంపతులకు ఆంజనేయులు మూడు సంవత్సరాలుగా అగ్ని వీర్ జవాన్ గా విధులు నిర్వహిస్తున్నాడు, సెలవులకు తన సొంత గ్రామం శ్రీపురం గ్రామం కు వచ్చాడు, ఆంజనేయులు రజాపురం సమీపంలో కుంటలో ఈతకెళ్లి మంగళవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో ముగ్గురు యువకులు ఈతకు వెళ్లారు. ఆంజనేయులు కుంటలో ఈత కొడుతూ గట్టుకు చేరుకోలేక మునిగి మృతి చెందారు. అక్కడే ఉన్న ఇద్దరు యువకులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది గాలించి మృతదేహాన్ని వెలికితీశారు. కొడుకు మృతి చెందాడని తల్లిదండ్రులు కన్నీరు మున్నేరయ్యారు, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

# అంతర్జాతీయ మానవహక్కుల కమిషన్ రాష్ట్ర చైర్మన్ (ఉమెన్స్ వింగ్) గా అనీస పాష నియమించబడ్డారు



**కల్లూరు ప్రతినిధి, మార్చి 17,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
గత 15 సం గా వివిధ మహిళా సమస్యలపై తనదైన శైలిలో పోరాడుతూ అనీస పాష మహిళలకు న్యాయం కల్పిస్తున్నారు.సమస్య ఏదైనా బాదితుల వెంట నడిచి వారి సమస్యలకు పరిష్కారం చూపుతారు.ఒక రాజకియ నైపద్యం ఉన్న ఇంటి కోడలిగా సమాజ సేవ కార్యక్రమాలను ప్రారంభించి, తర్వాత అంతర్జాతీయ మానవహక్కుల కమిషన్ ను జాయిన్ చేసి జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి కి చేరి గురువారం రోజు తన సేవలను రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు కూడా అందిస్తున్నారు.ఎప్పుడు ఎవ్వరికీ ఏ అవసరం వచ్చిన నేనున్నాను అంటూ ముందుండి తన సేవలను అందిస్తారు కుటుంబం మొత్తం గత 30 సం గా టీడీపీ పార్టీ కి సేవ చేస్తున్నారు,రాజకియ నైపద్యం ఉన్నప్పటికీ కూడా అనీస పాష ఐహెచ్ఆర్ సి ద్వారా తన సేవలను కొనసాగిస్తున్నారు, అలాగే పార్టీ క అవసరమైనప్పుడు తన సేవలను అందిస్తూ ముందుకు సాగుతున్నారు గత ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం, మైనారిటీ ఓట్లు చీలి కూడదు అని పార్టీ గెలుపు కోసం కష్టపడ్డారు టీడీపీ పార్టీ మీద అభిమానం మరియు సేవలు అనేది తమ కుటుంబ గత 30 సం గా చేస్తువస్తున్నారు కాబట్టి అది తన వ్యక్తిగతం అని కానీ తన సేవలు మాత్రం పార్టీలకు అతీతంగా పేద ధనిక భేదం లేకుండా సాగుతాయని తెలిపారు.తనను ఛైర్మన్ గా ఎన్నుకున్న తర్వాత తనపై బాధ్యతలు ఇంక పెరిగాయి కాబట్టి,తను చిత్తశుద్ధితో ఇంక తీవ్ర స్థాయిలో మహిళ సమస్యలపై తన పోరాటాన్ని కొనసాగిస్తానని తెలిపారు.అలాగే ఎక్కడైనా మహిళలపై అఘాయిత్యాలు జరిగితే సహించేది లేదని హెచ్చరించారు.ఆంధ్రరాష్ట్ర ప్రజలందరికీ ఉగాది మరియు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు

# డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రమాదాలపై వినూత్న అవగాహన కార్యక్రమం

## ట్రాఫిక్ పోలీసులు, ఇంజినీరింగ్ విద్యార్థుల ప్రత్యేక కార్యక్రమం








**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 17)**
కర్నూలు జిల్లా పోలీస్ అధికారి ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, కర్నూలు ట్రాఫిక్ సిఐ మన్సరుద్దీన్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా, మదనపల్లి లోని ఎంఐటీఎస్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు కర్నూలు నగరంలోని రాజ్ విహార్ మరియు సి క్యాంప్ ప్రాంతాల్లో రోడ్డు భద్రత, డ్రంక్ అండ్ డ్రైవ్ పై వినూత్న అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు.డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల కలిగే ప్రమాదాలను ప్రజలకు స్పష్టంగా తెలియజేసే విధంగా విద్యార్థులు నాటకం (డ్రామా) ప్రదర్శించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం ద్వారా మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రాణనష్టం మరియు తీవ్రమైన ప్రమాదాలు సంభవించే అవకాశాలు అధికంగా ఉంటాయని ప్రజలకు వివరించారు.ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు.
ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసు సిబ్బంది మరియు ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీశైలం నీటిని సంరక్షించి రాయలసీమ సాగు, త్రాగునీటి హక్కులను కాపాడాలి.

**కేసి కెనాల్ ఆయకట్టుకు తక్షణమే నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలి. - జిల్లా కలెక్టర్ కి బొజ్జా దశరథరామిరెడ్డి వినతి**

**నంద్యాల మార్చి 17( రిపబ్లిక్ న్యూస్) :**



శ్రీశైలం ప్రాజెక్టు జల నిర్వహణపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి కి రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి సవివరమైన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సమితి ఉపాధ్యక్షులు యర్రం శంకర రెడ్డి, కార్యవర్గ సభ్యులు నిట్టూరు సుధాకర్ రావుతో కలిసి మంగళవారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలో సమావేశమై రాయలసీమ హక్కులకు సంబంధించిన పలు జీ.ఓలు మరియు కీలక అంశాలను కలెక్టర్ గారి దృష్టికి తీసుకువచ్చారు.

కేసీ కెనాల్‌కు సంబంధించి అమల్లో ఉన్న ప్రభుత్వ ఉత్తర్వులు, బచావత్ ట్రిబ్యునల్ నిబంధనలు మరియు రాష్ట్ర విభజన చట్టంలోని విధానాలను వివరిస్తూ వాటిని పరిగణలోకి తీసుకుని నీటి విడుదలపై తగిన నిర్ణయం తీసుకోవాలని వారు కోరారు. సాగునీటి సలహా మండలి సమావేశానికి ముందుగానే రైతులు విస్తృతంగా రబి పంటలు సాగు చేసిన నేపథ్యంలో, కేసీ కెనాల్ ఆయకట్టుకు ముచ్చుమర్రి మరియు మల్యాల ఎత్తిపోతల పథకాల ద్వారా తక్షణమే నీటిని విడుదల చేసి పంటలను రక్షించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కుందూ నది పరివాహక ప్రాంతంలో నంద్యాల వరకు త్రాగునీటి అవసరాల కోసం అలగనూరు కాలువ ద్వారా నీటి సరఫరా చేయాలని సూచించారు. ఈ సంవత్సరం శ్రీశైలం రిజర్వాయర్‌కు సమృద్ధిగా నీటి ప్రవాహం వచ్చిన నేపథ్యంలో, ప్రాజెక్టు నిబంధనల ప్రకారం 854 అడుగుల కనీస నీటి మట్టం కంటే దిగువకు నీటిని విడుదల చేయకుండా, విద్యుత్ ఉత్పత్తిని తక్షణమే నిలిపివేసి నీటిని నిల్వ ఉంచాలని కోరారు. రాబోయే సంవత్సరంలో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశమున్నందున ముందస్తు జాగ్రత్తగా నీటిని సంరక్షించడం అత్యవసరమని తెలిపారు. త్రాగునీరు మరియు సాగునీటికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు రాయలసీమ ప్రాంత నీటి హక్కులను కాపాడుతూ భవిష్యత్తులో నీటి సంక్షోభం తలెత్తకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని, కేసీ కెనాల్‌కు మరో తడవ నీటి విడుదల చేపడతామని ఈ సందర్భంగా కలెక్టర్ రాజకుమారి గారు హామీ ఇచ్చారు.

# రఫి ఇఫ్తార్ విందుకు హాజరైన కొరముట్ల శ్రీనివాసులు, ద్వాజరెడ్డి.

**ఓబులవారిపల్లి మార్చి 17 రిపబ్లిక్ న్యూస్.**

ఓబులవారిపల్లి మండలం చెన్నరాజుపాడు గ్రామం స్థానికసర్పంచ్ రఫీ రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని పెద్దల రాత్రి సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ప్రభుత్వ విప్పు రైల్వేకోడూరు మాజీ శాసనసభ్యులు వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి కొరముట్ల శ్రీనివాసులు పాల్గొన్నారు,అనంతరం ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే రంజాన్ మాసం సందర్భంగా స్థానిక ముస్లిం పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు యువతకు ముస్లిమ్స్ అందరికీ ఆయన రంజాన్ పండుగ మరియు బడే రాత్ (పెద్దల పండుగ) శుభాకాంక్షలు తెలియజేశారు,

సందర్భంగా రఫీ స్వగృహం నందు ఏర్పాటుచేసిన



ఇఫ్తార్ విందుకు హాజరైన శ్రీనివాసులుమత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు అనంతరం వారితో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు,

ఈ కార్యక్రమంలో పుల్లంపేట ఎంపీపీ ముద్దా బాబుల్ రెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ ముప్పాళ్ళ



హేమన్ వర్మ, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, సీనియర్ నాయకులు మాదినేని వెంకటరెడ్డి,కోడూరు ఉపసర్పంచ్ శివ సాయి,రాయలసీమ జోన్ బూత్ కమిటీ అధ్యక్షుడు తల్లెం భరత్ కుమార్ రెడ్డి, వైకోట సర్పంచ్ ఈశ్వరయ్య, యాదవ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు కౌరెడ్డి సిద్దయ్య, ఓబుల్ రెడ్డి, మరియు వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నాన్నారు.

# అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలి


## డాక్టర్ కోలా ప్రసాద్.

**ఓబులవారిపల్లి మార్చి 17 రిపబ్లిక్ న్యూస్.**

రైల్వే కోడూరు మండలం బొజ్జవారి పల్లి గ్రామంలో ఉన్న ఇమ్మానియేల్ రక్షణ స్వస్థతశాల మందిరము నందు( యు సి పి ఐ సి )యునైటెడ్ క్రిస్టియన్ ప్రొటెక్షన్ ఇండియా కౌన్సిల్ దైవ సేవకుల ఐక్య సదస్సు లో పాల్గొన్న డాక్టర్ కోలా ప్రసాద్ క్రిస్టియన్ సోదరీ సోదరీమణులకు మంగళవారం సభాముఖంగా పిలుపునిచ్చారు, దైవ సేవకుల ఐక్య సదస్సు కన్వీనర్, మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నల్ల కదిరి గాళ్ళ, శాంతయ్య ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించడం జరిగినది,ఈ సభకు ముఖ్య అతిథులుగా దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నేషనల్ ప్రెసిడెంట్, మదర్ తెరిసా హ్యూమానిటీ అవార్డు గ్రహీత డాక్టర్ కోలా ప్రసాద్ పాల్గొన్నారు, యు సి పి ఐ సి కమిటీ మెంబర్స్ పాస్టర్ ప్రశాంత్, పాస్టర్ కృపా రాజు, పాస్టర్ డేవిడ్ రాజు, పాస్టర్ దేవరాజులను సభకు బొజ్జవారి పల్లి వాటర్ ట్యాంకు ప్రాంతం నుంచి భారీ జన సమూహంతో, బ్యాండ్ మేళాతో, వారికి చర్చి వరకు ఘనంగా స్వాగతం పలికారు. ఈసభ ను ఉద్దేశించి డాక్టర్ కోలాప్రసాద్ మాట్లాడుతూ యూసిపిఐసి అనే సంస్థ రాష్ట్రంలో క్రైస్తవులపై జరుగుతున్న దాడులకు



రక్షణగా నిలుస్తుందని, దేశంలో గాని, రాష్ట్రంలో గాని మతోన్మాద శక్తులకు క్రైస్తవులు చేసే కార్యక్రమాలకు ఎవరూ భయపడకుండా అందరూ కలిసికట్టుగా ఉండాలని, క్రైస్తవులు ఏ కార్యక్రమం చేసిన అండగా నిలుస్తామని, వారి యొక్క అభివృద్ధిలో ముందు ఉంటామని, రాష్ట్రంలో ఏమూలనైనా క్రైస్తవుల పైన దాడి జరిగితే అక్కడ యూసి పిఐసి అనేది గట్టిగా నిలబడి క్రైస్తవుల తరపున పోరాటం చేస్తుందని ఆయనతెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆర్గనైజర్ రాష్ట్ర నాయకులు శాంతయ్య మాట్లాడుతూ క్రైస్తవం అనేది మతం కాదు అదొక మార్గం అని,రాష్ట్రంలో ఏక్కడ దళితులపైన గాని ఏ క్రైస్తవుడి పైన గాని ఏ విధమైనటువంటి దాడి జరిగినా అక్కడ మేము ఉండి ఆ సమస్యకు పరిష్కారం కనుగొంటామని వారికి కఠినమైన శిక్ష పడేవిధంగా యు సి పి ఐ సి చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా




శాంతయ్య ఉద్ఘాటించారు అందరము యూసిపిఐసి ఆధ్వర్యంలో పనిచేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి బిషప్ సుందర్ సింగ్ , పాస్టర్ చంద్రపాల్ ,పాస్టర్ లూకా, సమతా నగర్ చర్చి ఫాస్టర్ ఉదయ్ ,బొజ్జవారిపల్లి చర్చిస్థాపకుడు జకరయ్య, సంఘ పాస్టర్ కిరణ్, పాస్టర్ సత్యం సర్దార్, పాస్టర్ శ్యాముల్ , పాస్టర్ డేవిడ్ రాజు, పాస్టర్ జోసెఫ్ , పాస్టర్ అహరోన్, పాస్టర్ పౌలు, పలువురు విశ్వాసులు,కాంగ్రెస్ పార్టీ పుల్లంపేట మండల అధ్యక్షులు సిగమాల రమేష్, రైల్వే కోడూరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాసల బాలమురళీకృష్ణ తదితరులు పాల్గొని సభను జయప్రదం చేశారు



# మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కస్తూర్బా స్కూలు తొలిమెట్టు.

**ఓబులవారిపల్లె మార్చి 17 రిపబ్లిక్ న్యూస్.**



ఓబులవారిపల్లి మండలం చిన్న ఓరంపాడు పంచాయతీ కడప చెన్నై చిన్న ఒరంపాడు క్రాస్ రోడ్డు సమీపాన ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఆధ్వర్యంలో మంగళవారం న్యూఅడ్మిషన్ క్యాంపెయిన్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ క్యాంపెయిన్ లో భాగంగా చిన్నంపల్లి ఎంపీపీ పాఠశాల, చిన్నంపల్లి హరిజనవాడ ఎంపీపీ పాఠశాల, రైల్వేకోడూరు మండలం మాధవరంపాడు, ఎంపీపీ పాఠశాల ప్రాంతాల్లో కస్తూర్బా గాంధీ విద్యాలయ ఉపాధ్యాయ బృందం పర్యటించి విద్యార్థుల తల్లిదండ్రులను కలుసుకున్నారు, విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయ బృందం మాట్లాడుతూ మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం తొలి మెట్టు అని, తల్లిదండ్రులు చొరవ చూపాలని కోరారు, ఈ విద్యాలయంలో ఉచిత వసతి, పోషకాహారం, నాణ్యమైన విద్య, సురక్షిత వాతావరణం వంటి ప్రత్యేక సదుపాయాల గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఉత్తమ విద్యను అభ్యసించేందుకు ఈ పాఠశాల మంచి వేదికగా ఆని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల స్పందన చూసి ఉపాధ్యాయ బృందం ఇంగ్లీష్ ఉపాధ్యాయులు శ్రావణి, జువాలజీ ఉపాధ్యాయురాలు శారద, ఒకేషనల్ టీచర్ భాగ్యలక్ష్మి సైన్స్ టీచర్ లక్ష్మీ ప్రసన్న హర్షం వ్యక్తం చేశారు,

# 2030 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై అవగాహన కార్యక్రమం




**ఓర్వకల్ ప్రతినిధి,**
**మార్చి 17,(ప్రజా రిపబ్లిక్ న్యూస్)**



2015 సంవత్సరం లో ఐక్యరాజ్యసమితి దేశంలో ప్రజలందరికీ ఆర్థిక సామాజిక మరియు పర్యావరణ సుస్థిరతను సమతుల్యం చేస్తూ 2030 నాటికి పేదరికం మరియు ఆకలిని అంతం చేయడము పర్యావరణాన్ని రక్షించడము సమ్మిళిత సమాజాన్ని నిర్ధారించడం ద్వారా భవిష్యత్తులో ప్రజలకు మరియు భూగోళనికి శాంతి మరియు శ్రేయస్సు కోసము సుస్థిర అభివృద్ధి లక్ష్యాల ను తయారు చేసి వాటి అమలులో క్షేత్రస్థాయి నుండి ప్రజలందరిని భాగస్వాములను చేయాలన్న సంకల్పంతో ప్రతిపాదించడం జరిగినది. సదరు లక్ష్యాలను అమలులో భాగంగా ప్రతి గ్రామము పేదరికం లేని మెరుగైన జీవనోపాదుల గ్రామం,పిల్లల స్నేహ పూర్వక గ్రామం, నీరు సమృద్ధి కలిగిన గ్రామం, సుపరిపాలన గల గ్రామ పంచాయతి,సామాజిక భద్రత, సామాజిక న్యాయం కలిగిన గ్రామం,పరిశు భ్రమైన మరియు పచ్చ దనాన్ని పెంచడం, ఆరోగ్యావంతమైన గ్రామం ఇలా అన్ని రంగాలలో ప్రజల భాగస్వముయంతో అభివృద్ధి పరచుటలో ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం పై అవగాహనా కల్పించడం జరిగినది.. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగ అనసూయ మాస్టర్ ట్రైనర్లు గోపాలు, కృష్ణమూర్తి, సుధీర్ వివిధ గ్రామాల వార్డు సభ్యులు ఎంపిటిసి సభ్యులు పాల్గొనడం జరిగినది

# బాల్య వివాహాలపై తల్లిదండ్రులకు అవగాహన

**బాల్యవివాహాలు వద్దు బంగారు భవిష్యత్తు ముద్దు**

**కర్నూలు (రిపబ్లిక్ న్యూస్ మార్చ్ 17)**




పెంచికలపాడు గ్రామం అంగనవాడి సెంటర్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది బి నాగమణి మహిళా పోలీస్ మాట్లాడుతూ మన గ్రామం నందు బాల్యవివాహాలు జరుగుతున్నట్టు మీకు తెలిసిన లేదా మీ చుట్టుపక్కల గాని మీ బంధువుల గాని జరుగుతున్నట్లు మీకు తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ వన్ జీరో నైన్ ఎయిట్ సమాచారం ఇవ్వగలరు లేదంటే వారి భవిష్యత్తును పసి మొగ్గలోనే వారి జీవితాన్ని నాశనం చేసిన వారు అవుతారు సమాచారం ఇచ్చినచో వారి బంగారు భవిష్యత్తును తీర్చి దిద్దిన వాళ్ళు అవుతారు లేదా మాకు సమాచారం వచ్చిన అమ్మాయికి 18 సంవత్సరంలోపు మరియు అబ్బాయికి 21 సంవత్సరంలోపు వివాహం చేసినచో అమ్మాయి తల్లిదండ్రులు అబ్బాయి తల్లిదండ్రులు పెళ్లి నిర్వహణ మద్దతు దారుణం అందరూ శిక్షింపబడతారు రెండు సంవత్సరాల జైలు శిక్ష లక్ష రూపాయల జరిమానము విధించబడును అనే సూచించారు ఎన్ రేణుక ఏఎన్ఎం వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు చేసినచో వారి ఆరోగ్యం ప్రెగ్నెన్సీ తర్వాత ఆ అమ్మాయి ఆరోగ్యం పట్ల చాలా బలహీనత అవుతుంది డెలివరీ టైం లో బ్లడ్ సర్కులేషన్ సరిగా లేక అమ్మాయి చనిపోవడానికి అవకాశం ఉంటుంది లేదా బేబీ చనిపోవడానికి అవకాశం ఉంది ఎందుకంటే ఆ అమ్మాయి వివాహానికి సిద్ధంగా లేదు ఈ విషయాన్ని గ్రామ ప్రజలు అమ్మాయి తల్లిదండ్రులు గ్రహించగలరు అని సూచించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బి నాగమణి మహిళా పోలీస్ ఎన్ రేణుక ఎల్లమ్మ కోనేరు స్వచ్ఛంద సంస్థ ఏరియా కోఆర్డినేటర్ మునిస్వామి ఆశా వర్కర్ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# మాకు ఇవ్వాల్సిన సొమ్ము చెల్లించమంటే బెదిరింపులు..


**- జనసేన నేత మైఫోర్స్ మహేష్ పై బాధితులు జి.రూప, సుధాకర్ రెడ్డి ఆరోపణలు..**

**- ఇప్పటికే అన్నమయ్య జిల్లా ఎస్పీ ఫిర్యాదు చేశాం..**

**- న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని వెల్లడించిన బాధితులు..**

**ఏపీ బ్యూరో, మార్చి 17 - (రిపబ్లిక్ న్యూస్) -**

అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లి పట్టణానికి చెందిన జనసేన పార్టీ నేత మై ఫోర్స్ మహేష్ పై బాధితులు మరోసారి ప్రెస్ మీట్ పెట్టి పాత్రికేయుల సమక్షంలో మాట్లాడుతూ లబోదిబోమన్నారు. మాకు ఇవ్వాల్సిన సొమ్ము చెల్లించాలని అడుగుతుంటే మమ్మల్ని బెదిరిస్తున్నారని జనసేన నేత మైఫోర్స్ మహేష్ పై బాధితులు జి.రూప, సుధాకర్ రెడ్డిలు ఆరోపించారు. మంగళవారం స్థానిక మదనపల్లి ప్రెస్ క్లబ్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితులు తమ బాధను విన్నవించుకున్నారు. బాధితురాలు రూప మాట్లాడుతూ తాను మదనపల్లి రెండవ డిపోలో ఆర్టీసీ కండక్టరుగా విధులు నిర్వహిస్తున్నానని తనతో పాటు మైఫోర్స్ మహేష్ తల్లి లక్ష్మీదేవి సైతం కండక్టరుగా పని చేస్తున్నారన్నారు. అయితే లక్ష్మీదేవి తన కుమారుల పిల్లల వివాహాల కోసం ఇతర అవసరాల కొరకు తన వద్ద 2017 సంవత్సరం నుండి విడతలు విడతల వారీగా రూ.18 లక్షలు తీసుకుందని బాధితురాలు రూప ఆరోపించారు. ప్రస్తుతం




తనకు డబ్బులు అవసరం కావడంతో వారిని అడుగుతుంటే మాపై దౌర్జన్యం చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. సహచర ఉద్యోగి, తోటి మహిళ అని తాను మానవత్వం దృక్పథంతో నగదు ఇస్తే ఆ నగదు తనకు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఇప్పటికే జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లికి ఫిర్యాదు చేశామని కోర్టులో సైతం కేసు వేశానని న్యాయం జరిగే వరకు పోరాడుతానని ఆమె స్పష్టం చేశారు. మరో బాధితుడు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గొల్లపల్లి రింగ్ రోడ్డులోని తన భవనాన్ని వెంకటేష్ రెడ్డి కుమార్తె సంగీతకు లీజుకు ఇచ్చామన్నారు. అయితే ఆమె భర్త జనసేన నాయకుడు మైఫోర్స్ మహేష్ హోటల్ నిర్వహిస్తూ తనకు బాడుగ చెల్లించడం లేదన్నారు. ఇప్పటి వరకు తనకు రూ.45 లక్షలు బాడుగ చెల్లించాలన్నారు. వారి హోటల్ నందు ఎవరైనా బిల్లు చెల్లించకుంటే ఊరుకుంటారా అని ప్రశ్నించారు. అంతే కాకుండా తన భవనం ముందు ప్రెస్ మీట్ పెట్టి తాను నిజాయితీపరుడనని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తాము బిల్డింగ్ బాడుగ చెల్లించమంటే ఎస్సీ, ఎస్టీ కేసులు పెడతామని బెదిరిస్తున్నారని కులాల పేర్లు చెప్పి భయ పెట్టడం ఎంతవరకు సమంజసమని వారి బెదిరింపులకు భయపడే వాళ్లెవరు లేరని స్పష్టం చేశారు. రాజకీయాల్లో ఉన్నత పదవుల్లో ఉన్నవాళ్లు హుందాగా వ్యవహరించాలని, ప్రజలకు మేలు చేయాలే గానీ ఇలా ఆర్థిక మోసాలు చేయకూడదని హితవు పలికారు. త్వరలోనే మైఫోర్స్ మహేష్ పై జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కలుస్తామని మా గోడు ఆయనకు వివరించి ఆయన దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ అంశంలో పోలీసు ఉన్నతాధికారులు, కూటమి ప్రభుత్వం విచారణ చేసి మాకు రావాల్సిన సొమ్మును మాకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుని మాకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ఈ విషయంపై జిల్లా ఎస్పీకి పిజిఆర్ఎస్ నందు అర్జీ సమర్పించామని దీనిపై విచారించి న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారన్నారు. మా గోడును వింటున్న మీడియాకు కృతజ్ఞతలు తెలిపారు. మాకు మీడియా సహకరిస్తా ఉందని మీడియా ద్వారానే మాకు మంచి జరుగుతుందనే నమ్మకంతో ఉన్నామని బాధితులు తెలిపారు..

# తంబళ్లపల్లి టీడీపీలో వర్గపోరు..



## - ఇంచార్జ్ పోస్ట్ కోసం ఫైట్..!! - అయోమయంలో తెలుగు తమ్ముళ్లు..

## - ఎవరో ఒకరు ఇంచార్జ్ గా వస్తే చాలంటున్న టీడీపీ నియోజకవర్గ క్యాడర్..

**ఏపీ బ్యూరో, మార్చి 17 - (రిపబ్లిక్ న్యూస్) -** ఉమ్మడి చిత్తూరు జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గ టీడీపీలో వర్గ విభేదాలు తారా స్థాయికి చేరాయి. ఆవిర్భావం తర్వాత టీడీపీకి బలమైన నియోజకవర్గాల్లో ఇది కూడా ఒకటి. కానీ ఇప్పుడు నాయకత్వం కోసం వెదుక్కోవాల్సిన దుస్థితి వచ్చింది. మాజీ ఎమ్మెల్యే ఏవి లక్ష్మీదేవమ్మ కుటుంబం పార్టీతో ఉన్నన్ని రోజులు ఆ లోపం కనిపించలేదు. కానీ మారిన పరిణామాల నేపథ్యంలో వాళ్లు టీడీపీ ని వీడి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. ఓటమి అనంతరం ఇరు పార్టీలకు దూరమయ్యారు. ప్రస్తుత పరిస్థితుల్లో టీడీపీ కి నేతలు కరువయ్యారు. ఇక 2014లో ఇక్కడి నుంచి తంబళ్లపల్లి టీడీపీలో పోటీ చేసిన అభ్యర్థి జి. శంకర్ యాదవ్ భారీ మెజార్టీతో గెలిచారు. 2019 కి వచ్చేటప్పటికి తంబళ్లపల్లి వైసీపీ అభ్యర్థిగా ఓటమిపాలైన ఏవి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఓటమి చెంది పార్టీకి దూరమైపోయారు. అటువంటి తరుణంలో తంబళ్లపల్లి వైసీపీ లోకి పెద్దిరెడ్డి ఇంటి నుండి తంబళ్లపల్లి కి అడుగు పెట్టారు. ఆయన అడుగుపెడుతూనే ప్రజలతో మమేకమయ్యారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలలో కలియతిరిగారు. కొద్ది రోజులకే ప్రజల్లో నమ్మకం ఏర్పరచుకొని టీడీపీ అభ్యర్థి జి. శంకర్ యాదవ్ తో పోటీకి దిగారు. ఆయన మీద వైసీపీ అభ్యర్థి పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి అఖండమైన మెజార్టీతో గెలిచి తంబళ్లపల్లి నియోజకవర్గంలో చరిత్ర సృష్టించారు. ఓటమి అనంతరం జి. శంకర్ యాదవ్ వ్యాపారాల నిమిత్తం బెంగళూరు లోనే ఎక్కువ సమయం గడిపారు. ఇక ఆ తర్వాత జరిగిన పరిణామాల్లో తంబళ్లపల్లిలో టీడీపీ పరిస్థితి దారుణంగా మారిపోయింది. జిల్లా అగ్ర నాయకులు కనీసం ఇటువైపు దృష్టి సారించలేదు. ఇక గత ఎన్నికల్లో అభ్యర్థి విషయమై చివరి దాకా లాగినా అధిష్టానం చివరికి మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ ను కాదని కొత్తగా పార్టీలో చేరి ఒక్కలిగా సామాజిక వర్గానికి చెందిన దాసరపల్లి జయచంద్రారెడ్డికి టికెట్టు ను కట్టబెట్టారు. ఆయన వైసీపీ అనుకూలుడంటూ ముద్ర వేసి అప్పట్లో శంకర్ వర్గం ఆయన్ని పూర్తిగా వ్యతిరేకించారు. అయినా పార్టీ అధిష్టానం అవేమీ పట్టించుకోకుండా జయచంద్రారెడ్డికే టిక్కెట్ ఇవ్వడం ఆపై వైసీపీ సెట్టింగ్ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి చేతిలో దాదాపు పదివేల ఓట్ల తేడాతో ఆయన ఓడిపోవడం జరిగింది. ఓడిపోయిన అభ్యర్థికే తంబళ్లపల్లి టీడీపీ ఇంచార్జ్ గా కొనసాగించారు. ఇక అప్పటి నుండి జి. శంకర్ యాదవ్ వర్గం జయచంద్రారెడ్డికి వ్యతిరేకంగా పోరాటం



చేస్తున్నారు. ఆయన టీడీపీ కేడర్‌కు దూరంగా, వైసీపీ కార్యకర్తలకు దగ్గరగా ఉంటున్నారని కూడా పెద్ద ఎత్తున ఆరోపించారు. రాష్ట్రంలో వైసీపీ, టీడీపీ ఘర్షణలు కొట్టుకున్న సందర్భాలు ఉన్నాయి. కానీ ఇక్కడ మాత్రం ఒకే పార్టీకి చెందిన రెండు కుంపట్లుగా విడిపోయి రెండు వర్గాలు రోడ్డెక్కి కొట్టుకున్న సందర్భాలు సైతం ఉన్నాయి. మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ఫ్లెక్సీల గొడవ నుండి ఇంచార్జ్ మంత్రి సమావేశంలో రచ్చదాకా ఏదో ఒక వ్యవహారం రెండు గ్రూపుల మధ్య నడుస్తూనే ఉంది. ఇదే సమయంలో ఎవరు ఊహించని విధంగా మొలకలచెరువు నకిలీ మద్యం వ్యవహారం బయట పడడం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనమే సృష్టించింది. దీనికంతా సూత్ర పాత్రధారులుగా టీడీపీ తంబళ్లపల్లి ఇంచార్జ్ జయచంద్రారెడ్డితో పాటు ఆయన బామ్మర్ది మంత్రి గిరిధర్ రెడ్డి మీద కూడా దీనికి సంబంధించి కేసులు నమోదవడంతో ఆయన వాళ్ల బామ్మర్ది దేశం విడిచి పారిపోయారు. ఇక ఆపై జరిగిన పరిణామాల నేపథ్యంలో జయ చంద్రారెడ్డిని పార్టీ ఇంచార్జ్ పోస్ట్ నుంచి తప్పించడమే కాకుండా పార్టీ నుండి బహిష్కరించారు. ఇక అప్పటి నుంచి జయ చంద్రారెడ్డి ఆయన బామ్మర్ది అజ్ఞాతంలోనే ఉంటున్నారు. ఆయన పార్టీ నుండి సస్పెండ్ అవడంతో ఇక నాకే ఇంచార్జ్ పదవి అంటూ దానికి నేనే అర్హుడని ఇంచార్జ్ పోస్ట్ నాకే కావాలంటూ జి. శంకర్ యాదవ్ మళ్లీ తెరపైకి వచ్చి పెద్ద ఎత్తున ప్రయత్నాలు మొదలెట్టాడు. జిల్లాకు చెందిన ఓ మాజీ మంత్రి ద్వారా తన ప్రయత్నాలను ముమ్మరం చేయడంతో పాటు పదవి వచ్చేసినట్టేనంటూ ఆయన అనుచరులు పెద్ద ఎత్తున ప్రచారం మొదలు పెట్టారు. ఈ పరిణామ క్రమంలో ఇన్నాళ్లు అజ్ఞాతంలో ఉన్న జయచంద్రా రెడ్డి 15 రోజుల కిందట ఒక వీడియో విడుదల చేయడం కలకలం రేపింది. ఆ వీడియోలో శంకర్ యాదవ్ పై జయచంద్రారెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డాడు. వైసీపీతో కుమ్మక్కయి సొంత పార్టీ క్యాడర్ దగ్గరే 10% కమీషన్ వసూలు చేసిన శంకర్ యాదవ్‌కు ఇంచార్జ్ పదవి అంటూ ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశాడు. తన తప్పు లేకపోయినా కేసు పెట్టారని, నిజాయితీగా బయటకు వస్తానని చెబుతూనే శంకర్‌ని ఇంచార్జ్ గా నియమించకుండా పోరాటం చేయాలంటూ తన వర్గానికి సూచించడం కలకలం రేగింది. ఆయన వీడియో బయటకు రావడం జి. శంకర్ యాదవ్ ను విమర్శించడంతో ఆయన వర్గీయులు అగ్గి మీద గుగ్గిలమయ్యారు. అక్రమ మద్యం తయారీలో దోషిగా తేలి దేశం విడిచి పారిపోయిన నువ్వా శంకర్ యాదవ్ ను విమర్శించే స్థాయి నీది కాదంటూ శంకర్ యాదవ్ వర్గీయులు కూడా అదే స్థాయిలో కౌంటర్ ఇచ్చారు. ఇలా నియోజవర్గంలో ఇంచార్జ్ పదవి కోసం పరస్పరం ఆరోపణలు చేసుకుంటూ పార్టీని గాలికి వదిలేశారని,



ఇప్పుడు నియోజకవర్గంలో మా బాధలు వినే నాథుడే లేరని తెలుగు తమ్ముళ్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఈ రెండు వర్గాలకు సంబంధం లేకుండా ఉంటున్న పాత టీడీపీ క్యాడర్ ఆవేదన మాత్రం మరింత వర్ణనాతీతం. వీళ్లతో వేగలేకపోతున్నామంటూ అమరావతికి వెళ్లి పార్టీ పెద్దలకు మొరపెట్టుకున్నారు. గతంలోనే శంకర్‌యాదవ్‌ని వ్యతిరేకించిన టీడీపీ కేడర్ మళ్లీ ఆయన్ని రానిచ్చే ప్రసక్తే లేదంటున్నారు. దీంతో కొద్ది రోజుల పాటు ఇంచార్జ్ పదవి అంశాన్ని పక్కనపెట్టి త్రిసభ్య కమిటీని వేస్తే బెటరని ఆలోచనలో పార్టీ అధిష్టాన పెద్దలు భావిస్తున్నట్టు సమాచారం. వీరి ఇరువురి మధ్య గొడవలు చూస్తూ వైసీపీ తెగ ఎంజాయ్ చేస్తోంది. ఇన్ని ముల్లు గులాలు పడుతున్న టీడీపీ కంచుకోటలో అధిష్టాన పెద్దలు పార్టీని ఎలా సెట్ చేస్తారో వేచి చూడాలి..

# పశువుల కాపరులకు చేయూత

**జాతీయ పశువ్యాధి నియంత్రణా పధకంఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు**

**ఇంటి వద్దనే ఏప్రిల్ 29వ తేదీ వరకూ టీకాలు కార్యక్రమం..**

**పశుసంవర్ధక శాఖ సంచాలకులు దామోదర్ నాయుడు..**

**విజయవాడ,మార్చి17 (రిపబ్లిక్ న్యూస్:** 4 నెలల వయస్సు గల ఆవు, గేదె జాతి పశువుల్లో , దూడల్లో గాలి కుంటు వ్యాధి సోకుతుందని పశుసంవర్ధక శాఖ సంచాలకులు టి. దామోదర్ నాయుడు చెప్పారు. గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను ప్రతీ రోజూ మొదలుకుని ఏప్రిల్ 29వ తేదీ వరకూ పశుపోషకుల ఇంటి వద్దనే పశుసంవర్ధక శాఖ సిబ్బంది అందజేయడం జరుగుతుందని చెప్పారు. ఈ అవకాశాన్ని పశు వుల కాపరులు తప్పనిసరిగా వినియోగించుకోవాలని చెప్పారు. గాలికుంటు వ్యాధి సోకడానికి ప్రధాన కారణం పశువులు బలహీనంగా ఉండడం, రోగనిరోధకశక్తి తక్కువుగా ఉండడం అన్నారు. సంకరజాతి పశువుల్లో వ్యాధి ఎక్కువ అన్నారు. గాలికుంటు వైరస్ ద్వారా సోకుతుందన్నారు. దీనికి నివారణెలి మార్గం అన్నారు. గాలికుంటు తీవ్రత వలన పాలదిగుబడి తగ్గడం, పశువులు ఈసుకు పోవడం, ఎద్దులు గిత్తలలో పొలం పనుల సామర్థ్యం తగ్గడం, దూడలు అయితే మరణించడం జరుగుతుందని చెప్పారు. దీనివలన పశుపోషకులకు తీవ్ర ఆర్థిక నష్టం కలుగుతుందన్నారు. గాలికుంటు నివారణ చర్యల్లో భాగంగా రాష్ట్రంలోని జిల్లాలకు 83 లక్షల 69 వేల 700 డోసుల వ్యాధి నిరోధక టీకాలను పంపిణీకి సిద్ధం చేశామని చెప్పారు. పశుపోషకులు ఇంటివద్దనే అందించే టీకాల పక్రియను పశువుల కాపరులు తప్పనిసరిగా వినియోగించుకోవాలన్నారు. పశువులలో పుండ్లు ఏర్పడడం, కలుషిత మేత, దాణా, నీరు సేవించడం, మలమూత్ర వ్యాధుల వలన గాలికుంటు వ్యాధి వైరస్ వ్యాపిస్తుందని సంచాలకులు వివరించారు. వ్యాధి నిర్ధారణకు ప్రధానమైన అంశాలు పశువుల్లో శరీర ఉష్ణోగ్రత 104-106 డిగ్రీల ఫారెన్ హీట్ ఉండడం. నోటిలో బొబ్బలు రావడం, అవి 24 గంటలు చితికి పోవడం, దీనివలన నొప్పి ఏర్పడడం, మేత తినలేకపోవడం, నోటి నుండి చొంగ కారుతుందని చెప్పారు. అంతే కాకుండా గిట్టల మధ్య బొబ్బల వలన పశువులు నడవలేవన్నారు. పొదుగు వ్యాధి రావడం, బ్యాక్టీరియా బొబ్బలను ఆశించడం, చీముతో కూడిన పుండ్లు తయారై పశువులు అస్వస్థతకు లోను అవుతాయని చెప్పారు. చూడి ఉన్న పశువుల్లో గాలికుంటు వలన గర్భస్రావం కలుగుతుందని చెప్పారుపశుసంవర్ధక శాఖ సిబ్బంది పశు వుల కాపరుల ఇంటి వద్దనే ఉచితంగా టీకాలు ఇస్తారని చెప్పారు. కావున పశుపోషకులు అందరూ గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ విలువైన పశువులను కాపాడుకోవాలని పశుసంవర్ధక శాఖ సంచాలకులు టి. దామోదర్ నాయుడు తమ ప్రకటనలో పశువుల కాపరులకు విజ్ఞప్తి చేశారు.

# సాగర్ డిఫెన్స్ ప్రాజెక్ట్‌తో మత్స్యకారులకు మేలు

**స్థానికంగా పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు**

**మత్స్యకారులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి**

**కలెక్టరేట్ సమావేంలో మంత్రి కొల్లు రవీంద్ర**



**నెల్లూరు,మార్చి17 (రిపబ్లిక్ న్యూస్:** జువ్వలదిన్నెలో ఏర్పడుతున్న సాగర్ డిఫెన్స్ ప్రాజెక్ట్ మత్స్యకారులకు ఎంతో మేలు చేస్తుందని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా సుమారు రూ. 2500 కోట్ల పెట్టుబడులు రానున్నాయని, స్థానికంగా పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు ఉంటాయని చెప్పారు. మత్స్యకారులు కేవలం వృత్తిపరంగా మాత్రమే కాకుండా పారిశ్రామికవేత్తలుగానూ ఎదగాలని సూచించారు. ఇందుకోసం 125 ఎకరాల భూమిని అందుబాటులో ఉంచి పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని వెల్లడించారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ అభివృద్ధిపై కలెక్టరేట్‌లో మత్స్యకార నేతలతో సమావేశం నిర్వహించారు. ప్రాజెక్ట్‌కు సంబంధించిన వివరాలను మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. ఈ సమావేశంలో కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, ఎమ్మెల్సీలు బీద రవిచంద్ర, కళ్యాణ్ చక్రవర్తి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌పై మత్స్యకారులలో ఉన్న అనుమానాలను సమావేశంలో నివృత్తి చేసినట్లు మంత్రి తెలిపారు. మంచి ప్రాసెసింగ్ చేసిన చేపల ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉందని, దీని ద్వారా మత్స్యకారులకు అధిక లాభాలు చేకూరుతాయని చెప్పారు. సాగర్ డిఫెన్స్ కంపెనీ కొంత భూమినే కోరిందని, మిగిలిన ప్రాంతం మత్స్యకారుల ప్రయోజనాలకే వినియోగిస్తామని స్పష్టం చేశారు. అదే సమయంలో వైసీపీ నేతలు ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నారని మంత్రి విమర్శించారు. పరిశ్రమలు రావడం వల్ల యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, గత పాలనలో పరిశ్రమలు వెనక్కి వెళ్లిపోయాయని ఆరోపించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో పరిశ్రమలు తిరిగి వస్తున్నాయన్నారు. ఎమ్మెల్యే వెంకటకృష్ణా రెడ్డి మాట్లాడుతూ.. ఫిషింగ్ హార్బర్‌లు.. మత్స్యకారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన గొప్ప కానుక అని అన్నారు. హార్బర్‌లకు అనుసంధానంగా పరిశ్రమలు రావాలని ప్రస్తుత ప్రభుత్వ ఆలోచన అని తెలిపారు. సాగర్ డిఫెన్స్ ప్రాజెక్ట్‌ను తీసుకువచ్చినందుకు చంద్రబాబు, నారా లోకేశ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

# మరింత పట్టుదలగా ప్రజల్లోకి

**గుండె ధైర్యం.. వైఎస్సార్‌సీపీ ట్రేడ్ మార్క్**

**విలువలు,విశ్వసనీయత మీద పుట్టిన వైఎస్సార్‌సీపీ**

**ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గాలికొదిలేసిన కూటమి**

**మన పాలనలో క్యాలండర్ ప్రకారం హామీల అమలు**

**గ్రాస్ అప్పులు రెండేళ్లకే రూ.3.30లక్షల కోట్లు దాటాయి**

**మనం మంచి చేశాం కనకనే ప్రతి ఇంట్లో పాలనపై చర్చ**

**ఇక మిగిలి ఉన్నది రెండేళ్లే...చివరి ఏడాది ఎన్నికలు**

**మధ్యలో నా పాదయాత్రతో ప్రజల్లో చైతన్యం తెస్తా**

**ఒంగోలు పార్టీ కేడర్‌తో సమావేశంలో వైఎస్ జగన్**



**అమరావతి,మార్చి17 (రిపబ్లిక్ న్యూస్:** గుండె ధైర్యం.. వైఎస్సార్‌సీపీ ట్రేడ్ మార్క్ అని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. వైఎస్సార్‌సీపీ జగన్‌ది మాత్రమే కాదు.. వైఎస్సార్‌సీపీ అంతా కలిసి కట్టుగా నిర్మించుకున్నాం. వైఎస్సార్‌సీపీ విలువలు,విశ్వసనీయత మీద పుట్టింది. అదే పునాదుల మీద కొనసాగుతోంది. గుండె ధైర్యం.. వైఎస్సార్‌సీపీ ట్రేడ్ మార్క్.మనం మంచి చేశాం. కాబట్టే ప్రజలతో కలిసి ముందుకెళ్తున్నాం. మన పాలనకు, బాబు పాలనకు మధ్య తేడా ప్రజలు గుర్తించారు. ప్రతి ఇంట్లోనూ ఇదే చర్చ జరుగుతోందన్నారు. మంగళవారం తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కేడర్‌తో వైఎస్ జగన్ భేటీ అయ్యారు. వైఎస్ జగన్ భేటీలో పార్టీ జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, ఒంగోలు ఇంఛార్జి చుండూరు రవి, పార్లమెంటు ఇంఛార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సహా స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. అవినీతి కోసం మాత్రమే వాళ్లు అధికారంలో ఉన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గాలికొదిలేశారు. మనం అధికారంలోకి వచ్చినప్పుడు అద్భుతమైన రాష్ట్రాన్ని ఇచ్చినట్లు బాబు బిల్డప్. వ్యవస్థల్ని ఛిన్నాభిన్నం చేసి అప్పగించారు. కేవలంలో ఖజానాలో రూ. 100కోట్లు మాత్రమే ఉంచారు. తర్వాత కోవిడ్ లాంటి కష్టాలు ఎదుర్కొన్నాం. ఆర్థికంగా ఒత్తిళ్ల మధ్య మన పరిపాలన సాగింది. ప్రజలకు ఇచ్చిన మాటను ఎప్పుడూ వదిలి పెట్టలేదు. దేశ చరిత్రలో జరగని విధంగా హామీలు అమలు చేశాం. ముందుగానే క్యాలండర్ ఇచ్చి హామీలను అమలు చేశాం. బడ్జెట్‌లో క్యాలెండర్ పెట్టి పథకాలు అమలు చేశాం. పేదలను, మధ్యతరగతి ప్రజలను ఆదుకున్నాం. మన హయాంలో రూ. 3.31లక్షల కోట్లు అప్పు చేస్తే రూ. 2.7లక్షల కోట్లు అక్కచెల్లెమ్మల ఖాతాలో వేశాం. రెండేళ్లకే చంద్రబాబు కమిటెడ్ అప్పులు.. గ్రాస్ అప్పులు రెండేళ్లకే రూ. 3.30లక్షల కోట్లు దాటాయి. చంద్రబాబు హామీలు మోసాలుగా తేలిపాయా యని వైఎస్ జగన్ అన్నారు. 'మన పథకాలన్నీ చంద్రబాబు నాయుడు రద్దు చేశారు. ఈ డబ్బులన్నీ ఎవరి జేబులోకి వెళ్లిపోయాయి. జగన్ ఏం చేయగలిగాడు. బాబు ఎందుకు చేయలేక పోతున్నాడని చర్చిస్తున్నారు. అవినీతికి తావు లేకుండా మనం పథకాలు అమలు చేశాం. ఇప్పుడు దోచుకో.. పంచుకో.. తినుకో.. ఇదే కొనసాగుతుందని దుయ్యబట్టారు. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయాలు రావడం లేదు. అమరావతి పనుల్లో తీవ్రమైన అవినీతి. భూములను శెనక్కాయలకు, బెల్లానికి ఇచ్చేస్తున్నారు. ఏపీలో ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. డ్రగ్స్ తీసుకుంటూ టీడీపీ ఎంపీ పుట్టా మహేష్ పట్టుబడ్డారు. పార్లమెంటు చరిత్రలో డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడ్డ ఎంపీ ఆయనే. ఇలాంటి వాటిపట్ల చంద్రబాబు వ్యవహరించిన తీరు దారుణం అన్నారు. చంద్రబాబు ఒక పాలకుడిగా వ్యవహరించడం లేదు. మోసం చేశారని బాధితురాలు సీఎంకు ఫిర్యాదు చేస్తే కమిటీలు వేస్తామంటున్నారు. ఆదిమూలం మహిళపై లైంగిక దాడి చేస్తే పంచాయతీ చేశారు. కేజీబీవీ మహిళా ప్రిన్సిపల్‌పై వేధింపులకు పాల్పడ్డ ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్‌పై నో యాక్షన్. మహిళలకు అశ్లీల వీడియో కాల్స్ చేసిన గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే మీద నో యాక్షన్ అన్నారు. చివరకు మంత్రి సంధ్యారాణి పీఏ మీద నో యాక్షన్. ప్రస్తుత టీటీడీ ఛైర్మన్ మీద కూడా నో యాక్షన్. వీడియో, ఫొటోలతో పట్టుబడ్డా నో యాక్షన్. ఆదినారాయణరెడ్డి కొడుకు డ్రగ్స్‌తో పట్టుబడితే నో యాక్షన్. తన కొడుకు స్విమ్మింగ్? పూల్స్? వద్ద తాగుతు, తూలుతూ అమ్మాయిలతో డ్యాన్స్ చేస్తే నో యాక్షన్ అన్నారు. తన బావమరిది మహిళలపై నీచంగా మాట్లాడితే నో యాక్షన్. చిన్నప్పుడు తాను ఇంతకంటే ఎక్కువే చేశానని బాబు అన్నారు. వీళ్లకు ప్రజలకు మంచి చేయాలన్న మైండ్ సెట్ లేదు. చంద్రబాబుకు ఇక మిగిలింది రెండేళ్లే. చివరి ఏడాది ఎలాగూ ఎన్నికలున్నాయి. మధ్యలో నా పాదయాత్ర కూడా ఉంటుంది. జగన్ 2.0లో కార్యకర్తలకు పెద్దపీట. కార్యకర్తల ద్వారానే ప్రజలకు మరింత మంచి' అని అన్నారు. ఒంగోలు నియోజకవర్గంలోని కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులతో వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై కీలక సూచనలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గాల వారీగా ఇలాంటి సమావేశాలు నిర్వహిస్తున్నామని, వాటిలో భాగంగానే ఈ సమావేశం నిర్వహించామని తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తన ఒక్కరిది కాదని, వైఎస్ రాజశేఖర్ రెడ్డిని ప్రేమించే ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా నిర్మించిన పార్టీ అని జగన్ పేర్కొన్నారు. పార్టీ విలువలు, విశ్వసనీయత మీదే పుట్టిందని.. అదే పునాదులపై ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. గత 16 సంవత్సరాల్లో ప్రజల తరఫున అనేక పోరాటాలు చేశామని, గుండెధైర్యమే వైసీపీ ట్రేడ్ మార్క్ అని వైఎస్ జగన్ చెప్పారు. తమ ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను తుచా తప్పకుండా అమలు చేశామని తెలిపారు. మేనిఫెస్టోను కచ్చితంగా పాటిస్తూ ముందుగానే క్యాలెండర్ ప్రకటించి పథకాలను అమలు చేసినట్టు గుర్తు చేశారు. ఆర్థిక ఒత్తిళ్లు, కోవిడ్ వంటి సంక్షోభాల మధ్య కూడా పేదలు, మధ్యతరగతి ప్రజలకు అండగా నిలిచామన్నారు. వైసీపీ హయాంలో తీసుకున్న అప్పుల్లో పెద్ద భాగాన్ని నేరుగా ప్రజల ఖాతాల్లోకి పంపించామని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం మీద విమర్శలు చేస్తూ.. సీఎంచంద్రబాబు హామీలను నిలబెట్టుకోలేకపోయారని వైఎస్ జగన్ ఆరోపించారు. రెండేళ్లలోనే భారీ అప్పులు చేసినప్పటికీ ప్రజలకు ఉపయోగపడే విధంగా వాటిని వినియోగించలేదని విమర్శించారు. తమ ప్రభుత్వ పథకాలను రద్దు చేసి ప్రజలను నిరాశపరిచారని అన్నారు. అమరావతి అభివృద్ధి పనుల్లో అవినీతి జరుగుతోందని జగన్ ఆరోపించారు. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయాలు రావడం లేదని, దోపిడీ పెరిగిందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధ్వాన్నంగా మారిందని విమర్శించారు. ఈ సందర్భంగా చుండూరు రవికి తన పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించారు.



# సమాజానికి చీడలా..
# డ్రగ్స్ మహమ్మారి !



**మార్చి17 (రిపబ్లిక్ న్యూస్:**
ఉడ్తా పంజాబ్... పేరుతో ఆనాడు గోలగోల జరిగింది. పంజాబ్ మాదక ద్రవ్యాలకు నిలయంగా మారింది. అక్కడ యువత పెడదారి పడుతోందని దేశవ్యాప్తంగా ఆందోళన వెల్లువెత్తింది. దీనిపై సినిమాలు వచ్చాయి. ఇప్పుడు దేశంలో ఎక్కడో ఒకచోట మాదక ద్రవ్యాలు పట్టుబడుతూనే ఉన్నాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గంజాయి రవాణా, మాదక ద్రవ్యాల వినియోగం ఆందోళన కలిగిస్తోంది. గంజాయి మత్తులో అనేకానేక హత్యాచారాలు జరిగాయి. ఇటీవల మదనపల్లెలో ఓ దుండగులు బాలికను హత్యాచారం చేసిన సంగతి చూశాం. మద్యం, మత్తు పదార్థాలు సమాజాన్ని ఛిన్నాభిన్నం చేస్తున్నా పాలకులు పట్టించు కోవడం లేదు. కఠిన చర్యలు తీసుకోవడం లేదు. దీంతో గంజాయి బ్యాచ్‌లు రెచ్చి పోతున్నాయి. నిత్యం కాపలా కాసి పట్టుకుంటున్నా గంజాయి రవాణా ఆగడం లేదు. రేవ్ పార్టీలు, ఫామ్ హౌజ్ పార్టీల్లో డ్రగ్స్ విచ్చలవిడి వినియోగం మరింత ఆందోళన కలిగిస్తోంది. ప్రజాప్రతినిధులే డ్రగ్స్ స్వీకరిస్తే సమాజానికి ఏం సందేశం ఇవ్వాలనుకుంటున్నారు. మొయినా బాద్ ఫామ్‌హౌజ్‌లో తెలంగాణ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి, ఏలూరు ఎంపి పుట్టా మహేశ్‌లు పట్టుబడడం దారుణం కాక మరోటి కాదు. ఇలాంటి వారిని రాజకీయాల నుంచి తరిమేయాలి. ఇలాంటి వారిని ప్రజాజీవితానికి దూరం చేయాలి. మొగ్గలోనే తుంచే యాలి. ఇలాంటి వారు మళ్లీ రాజకీయ జీవితంలోకి రాకుండా కఠిన ఆంక్షలు విధించాలి. ఇలాంటి వారి వల్లనే నేర సామ్రాజ్యం విస్తరిస్తుంది. డ్రగ్స్ ఎంతటి దారుణానికైనా తెగించేలా చేస్తుంది. హైదరాబాద్ నగర శివార్లలోని మొయినాబాద్ అజీజ్ నగర్ లో గల మాజీ ఎంఎల్ఎ పైలట్ రోహిత్ రెడ్డి ఫాం హౌస్ లో జరిగిన డ్రగ్స్ పార్టీని ఈగల్, ఫోర్త్ సిటీ పోలీసులు గుట్టురట్టు చేయడం వెనుక భారీ ఆపరేషన్ కొనసాగింది. ఈ పార్టీలో ప్రముఖులు వున్నట్లు, ఇందులో డ్రగ్స్ వాడుతున్నట్లు సమాచారం అందుకున్న ఈగల్ పోలీసులు దీనిపై స్థానిక పోలీసుల సహకారంతో గత శనివారం రాత్రి పది గంటల సమయంలో దాడులు చేయడం తెలిసిందే. ఈ సమయంలో అక్కడ ఒక మహిళతోపాటు 11 మంది వున్నారు. వీరంతా మద్యం మత్తులో వుండగా కొందరు డ్రగ్స్ సేవించినట్లు అనుమానాలు వుండడంతో అందరికి డ్రగ్స్ పరీక్షలు జరిపారు. ఇదే సమయంలో వాష్ రూం వద్ద చేతిలో ఎ32 కాలిబర్ రివాల్వరన్ను పట్టుకుని వుండగా అతన్ని పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకున్నారు. అతని పేరు నమిత్ శర్మగా తేలింది. ఇతని చేతిలో వున్న రివాల్వర్ జర్మనీలో తయారైనట్లు తేలింది. ఇతనికి సమీపంలో మరో వ్యక్తి ఖాళీ తూటా పట్టుకుని వుండగా అతన్ని కూడా అదుపులోకి తీసుకున్నారు. ఇతన్ని సిల్వేరి శరత్‌కుమార్గా గుర్తించారు. ఇతని వద్ద 26 గ్రాముల కొకైన్, భారీగా మద్యం సీసాలు పట్టుబడ్డాయి. ఘటనా స్థలంలో తూటాతో పాటు మొత్తం 4 ఖాళీ తూటాలు లభ్యమయ్యాయి. రివాల్వర్ తోపాటు తూటాను, ఖాళీ తూటాలను పరీక్షల నిమిత్తం ఎఫ్ఎస్ఎల్‌కు పరీక్షల నిమి త్తం పంపారు. ఎక్కడో యూరప్, ఆఫ్రికా దేశాల్లో ఉన్న ఈ దురలవాటు మెల్లగా మనదేశంలోకి అడుగుపెట్టి ఆందోళనకు గురి చేస్తోంది. మెక్సికోలో డ్రగ్స్ మాఫియా డాన్ ఎలా నేర సామ్రాజ్యాన్ని స్థాపించాడో ఇటీవలే చూశాం. అతడిని ఎన్‌కౌంటర్ చేశరు. అలాగే ఇక్కడి నేరాలను కూడా ఆదిలోనే అదుపు చేయకపోతే సమాజానికి క్యాన్సర్‌లా పట్టిపీడిస్తుంది. 1980లో ఎల్మెంచో కాలిఫోర్నియాలో హెరాయిన్ సరఫరా చేస్తూ పోలీసులకు దొరికాడు. కొంతకాలం జైలుశిక్ష కూడా అను భవించాడు. తిరిగి మెక్సికోకి వచ్చాక కొన్నాళు పోలీసుగా పనిచేశాడు. ఆపై అన్ని మెళకువలు తెలుసుకున్నాకదాన్ని వదిలిపెట్టి 2009లో తన డ్రగ్ మాఫియాకు ప్రాణం పోసాడు. అనూహ్యంగా ఆ ముఠా 2015లో 20 మంది పోలీసుల్ని తలలు నరికి చంపేసింది. అప్పట్నించిమెంచో మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ జాబితాలోకి చేరి పోయాడు. ఎల్మెంచో వద్దనున్న ఆయుధ సంపత్తి అలాంటిలాంటిది కాదు. సాయుధ వాహనాలు, రాకెట్ లాంఛర్లు, భారీ ఎత్తున ఆయుధాలను కూడా మెక్సికో సైన్యం స్వాధీన పరుచుకొంది. అతని ముఠాలో ఉన్న వాళ్లంతా కిరాయి హంతకులుగా పేరుపడిన వారే. తనకు ఎదురు తిరిగిన ప్రభుత్వాధి కారుల్ని నిర్దాక్షిణ్యంగా చంపేవాడు. ఈ ముఠా మెక్సికో సైన్యానికి సవాల్‌గా మారింది. అతడి నేర సామ్రాజ్యాన్ని పెంచిపోషించిన వారెవరో అందరికీ తెలుసు. ఇది ప్రపంచానికి ఓ గుణపాఠం కావాలి. తెలంగాణ మాజీ న క్సలైట్ నయీమ్‌ను పెంచి పోషించిందెవరో అందరికీ తెలుసు. ఇలా నేరగాళ్లను ప్రోత్సహించడం వల్ల సమాజం ఛిద్రం కాగలదని గుర్తించాలి. అందుకే నేర స్వభావం ఉన్న వారికి ఏ రూపంలోనూ సకహరించ కూడదు. భారాస మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఫాంహౌస్‌లో పట్టుబడిన ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్‌తో పాటు అతని స్నేహితుడు నమిత్‌శర్మల మత్తు చరిత్ర కొత్త అనుమానాలు రేకెత్తి స్తోంది. మత్తు మందులు వాడే అలవాటు వీరికి గతంలోనూ ఉన్నట్లు పోలీసులు భావిస్తున్నారు. దిల్లీ వాసి నమిత్‌శర్మ, ఏలూరు ఎంపీ మహేశ్‌ల నుంచి సేకరించిన నమూనాల్లో ఇతర మాదకద్రవ్యాల అవశేషాలు కూడా లభించడమే ఇందుకు కారణమని చెబుతున్నారు. వాస్తవానికి తాజా కేసు దర్యాప్తుతో దీనికి సంబంధం లేకపోయినప్పటికీ మత్తు మందుల సరఫరా మూలాలను గుర్తించేందుకు అవకాశం ఉంటుందన్న ఉద్దేశంతోనే పోలీసులు పాత విషయాలనూ తవ్వితీయబోతున్నారు. పార్టీలో తాము డ్రగ్స్ వాడలేదని నిందితులు తొలుత బుకాయించినప్పటికీ పోలీసుల పరీక్షల్లో మొత్తం 11 మందిలో ఆరుగురికి పాజిటివ్ వచ్చింది. ఇందులో నమిత్‌శర్మ నుంచి సేకరించిన నమూనాల్లో యాంఫిటమిన్, మెథా యాంఫిటమిన్, కొకైన్ ఆనవాళ్లు లభించాయి. పుట్టా మహేశ్ నుంచి సేకరించిన నమూనాల్లో యాంఫిటమిన్, మెథా యాంఫిటమిన్ ఆనవాళ్లు దొరికాయి. మిగతా నలుగురూ కొకైన్ వాడినట్లు తేలింది. పోలీసులు ప్రశ్నించినప్పుడు తాను సిమ్లా నుంచి కొకైన్ తీసుకొచ్చా నని బెంగళూరుకు చెందిన కౌషిక్ రవి వెల్లడించాడు. వారి సోదాల్లోనూ కొకైన్ మినహా ఇతరత్రా మత్తు మందులేవీ అక్కడ దొరకలేదు. కానీ, నమిత్‌శర్మ, పుట్టా మహేశ్‌ల నమూనాల్లో మాత్రం ఇతర మాదక ద్రవ్యాల ఆనవాళ్లు లభించాయి. వారిద్దరూ వీటిని శనివారం జరిగిన పార్టీలో తీసుకున్నారా...? అంతకు ముందే వాడారా..? అనే వివరాలన్నీ తదుపరి దర్యాప్తులో వెల్లడవుతాయని పోలీసులు చెబుతున్నారు. వీటన్నింటినీ పరిశీలిస్తే రోహిత్‌రెడ్డి ఫాంహౌస్‌లో చిక్కిన వారందరికీ కొంతకాలంగా మత్తుమందులు వాడే అలవాటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. పరీక్షలు చేసినపుడు ఆరుగురు డ్రగ్స్ వాడగా, అందులో ఐదుగురు కొకైన్ తీసుకున్నట్లు తేలింది. మొత్తంగా ఈ కేసుతో పాటు గతంలో పట్టుబడ్డ కేసులను కూడా విచారించాలి. అక్రమ సంపాదనకు అలవాటు పడ్డవారు డ్రగ్స్ పార్టీలకు అలవాటు పడుతున్నారు. తెలంగాణ లో గతంలో సినీ రంగాన్ని కూడా మాదకద్రవ్యాల కేసు ఓ కుదుపు కుదిపింది. కానీ ఆ కేసు ఆచూకీ లేకుండా పోయింది. వీటిని ఇలాగే వదిలేస్తే రేపు సమాజానికి సవాల్‌గా మారుతుందని గుర్తించాలి. ఉడ్తా పంజాబ్ కాదు..ఉడ్తా తెలుగు రాష్ట్రాలుగా మారినా ఆశ్చర్యం లేదు. గంజాయి, డ్రగ్స్‌పై రాజకీయ కేసులే కాకుండా మామూలుగా కూడా ఎక్కడా ఎవరు ఉన్నా కఠిన చర్యలు తీసుకోవాలి. సమాజం చెడిపోక ముందే మేల్కోవాలి.

# అరటి ఎగుమతులు ఢమాల్
## ముందుకు రాని కొనుగోలుదారులు -ఆందోళనలో అరటి రైతులు



**అనంతపురంమార్చి17 (రిపబ్లిక్ న్యూస్:**
పశ్చిమ దేశాల్లో కొనసాగుతున్న యుద్ధంతో అరటి రైతులు కుదేలవుతున్నారు. ఎగుములు ఆగి, ధరలు పడిపోవడంతో పలు చోట్ల అరటి రైతులు ఆందోళనకు దిగారు. తమ పంటలను కొనుగోలు చేయాలని కోరుతున్నారు. 20 రోజుల క్రితం ఆశాజనకంగా ఉన్న అరటి ధర ఉన్నఫలంగా పడిపోయింది. కిలో రూ.5కు కూడా కొనే నాథుడు కరువవ్వడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో అరటి సాగు గణనీయంగా ఉంది. తాడిపత్రి, శింగనమల, కళ్యాణదుర్గం, ధర్మవరం, రాప్తాడు నియోజకవర్గాల్లో ఈ పంటను ఎక్కువగా సాగు చేస్తున్నారు. దాదాపు 47 వేల ఎకరాల్లో ఈ ఏడాది అరటి సాగైంది. ఫిబ్రవరిలో కిలో రూ.22 నుంచి రూ.24 వరకు ధర పలికింది. వారం రోజులుగా అరటిపై యుద్ధం నీడలు కమ్ముకోవడంతో ఎగుమతి పూర్తిగా ఆగిపోయింది. కొనేందుకు వ్యాపారులు ముందుకు రాకపోవడంతదో తోటల్లోనే అరటి కాయలు వాడిపోతున్నాయి. ఎకరా విస్తీర్ణంలో అరటి సాగు, కోత కూలి కలుపుకొని సుమారు రూ.1.40 లక్షల వరకూ ఖర్చవుతోంది. ఎకరాకు 20 టన్నులు దిగుబడి వస్తోంది. ప్రస్తుత ధర ప్రకారం ఎకరాకు లక్ష రూపాయలు మాత్రమే వచ్చే అవకాశముంది. అది కూడా మొదటి పంట అయితేనే ఈ ధర వస్తుంది. పంట కొనుగోలుకు వ్యాపారి వస్తేనే ఇది సాధ్యమవుతుంది. లేదంటే ఎండ తీవ్రతకు నెల రోజుల్లో గెలలు నేలకొరిగే ప్రమాదం ఉంది. రెండు, మూడో ఏడాది పంటను అడిగేవారు కరువయ్యాడు. మైక్రోసన్ అరటిని సాగు చేసిన వారి పొలాల్లో పంట కోత దశలో నాణ్యతగా ఉంది. ఎకరాకు 20 టన్నుల దిగుబడి వచ్చింది. వారం ముందు వరకు వ్యాపారులు టన్ను రూ.20 వేలకు అడిగారు. ప్రస్తుతం వారికి ఫోన్ చేస్తే ధర పడిపోయిందంటూ టన్ను ఐదు వేల రూపాయలకు కూడా కొనుగోలుకు ముందుకురావడం లేదని వాపోతున్నారు. పంట కోయకపోతే గెలలు నేలకొరిగిపోయి పూర్తిగా నష్టపోతామని అంటున్నారు. ప్రభుత్వం వెంటనే తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

# వీడియో సరదా ప్రాణం తీసింది..
## కెమెరా ముందు ఛాతిలో పిస్టల్ తో కాల్చుకున్న యువకుడు!



**మార్చి17 (రిపబ్లిక్ న్యూస్:**
సోషల్ మీడియా వీడియోల మోజులో పడి యువత ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్న ఘటనలు తరచూ జరుగుతూనే ఉన్నాయి. తాజాగా తూర్పు ఢిల్లీలో ఇలాంటి అత్యంత దారుణమైన ఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. కేవలం సరదా కోసం, ఓ స్టంట్ వీడియో చిత్రీకరిస్తూ 28 ఏళ్ల యువకుడు తన ప్రాణాలను తానే తీసుకున్నాడు. సోదరుడు కెమెరాలో రికార్డ్ చేస్తుండగానే, తన ఛాతిపై తుపాకీ పెట్టుకుని ట్రిగ్గర్ నొక్కి అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం న్యూ అశోక్ నగర్‌లోని దల్లుపురా గ్రామానికి చెందిన పవన్ (28) ఈ ఘటనలో మరణించాడు. తన కజిన్ అయిన హిమాన్షుకు చెందిన లైసెన్స్‌డ్ పిస్టల్‌ను పవన్ తన చేతిలోకి తీసుకుని ఎగాదిగా పరీక్షించాడు. ఈ క్రమంలో ఓ స్టంట్ వీడియో తీయాలని నిర్ణయించుకున్నాడు. హిమాన్షు ఈ ఘటనను తన మొబైల్‌లో చిత్రీకరిస్తుండగా, పవన్ తుపాకీలోకి మ్యాగజైన్ లోడ్ చేశాడు. "ఆ బటన్ నొక్కు, లోపలికి వెళ్తుంది" అని హిమాన్షు సూచించడం వీడియోలో వినిపించింది.

ఆ తర్వాత పవన్ తుపాకీని కాక్ చేయగా, హిమాన్షు "ఫైర్ చేయొద్దు" అని హెచ్చరించాడు. కానీ, ఆ మాటలను పవన్ ఏమాత్రం పట్టించుకోలేదు. క్షణాల వ్యవధిలోనే తుపాకీని తన ఛాతి ఎడమ వైపు పెట్టుకుని, కెమెరా వైపు చూసి చిన్నగా నవ్వాడు. మరుక్షణమే ట్రిగ్గర్ నొక్కడంతో తూటా దూసుకెళ్లింది. తీవ్ర రక్తస్రావంతో పవన్ అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. ఈ అనూహ్య పరిణామంతో షాక్‌కు గురైన హిమాన్షు.. "సోదరా, ఏం పని చేశావ్?" అని భయంతో అరవడం వీడియోలో రికార్డయింది. వెంటనే పవన్‌ను వసుంధర ఎన్‌క్లేవ్‌లోని ధర్మశిల ఆసుపత్రికి తరలించగా, అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సమాచారం అందుకున్న పోలీసులు, ఫోరెన్సిక్ బృందాలు ఘటనా స్థలాన్ని, ఆసుపత్రిని పరిశీలించాయి. హిమాన్షుకు చెందిన లైసెన్స్‌డ్ పిస్టల్‌తో పాటు 10 లైవ్ క్యాట్రిడ్జ్‌లను, ఘటనను రికార్డ్ చేసిన మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. వీడియో ఆధారాలు, ప్రాథమిక విచారణ ఆధారంగా న్యూ అశోక్ నగర్ పోలీస్ స్టేషన్‌లో బీఎన్ఎస్ సెక్షన్ 105, ఆర్మ్స్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఐసిస్ ఉగ్రవాద సంస్థతో సంబంధాలు
## మొరాదాబాద్‌లో డెంటల్ విద్యార్థి అరెస్ట్



**లక్నో,మార్చి17 (రిపబ్లిక్ న్యూస్:**
యుపిలో టెర్రరిస్ట్ సంబంధాలు ఉన్నవారిపై దాడులు కొనసాగుతున్నాయి. నిషేధిత ఉగ్రవాద సంస్థ ఐసిస్‌తో ఆన్‌లైన్‌లో సంబంధాలున్నాయనే ఆరోపణలతో 19 ఏళ్ల వైద్య విద్యార్థిని యుపి పోలీసులు అరెస్ట్ చేశారు. ఆదివారం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. భారత్‌లో పనిచేస్తున్న ఐసిస్ అనుబంధ ఆన్‌లైన్ నెట్‌వర్క్ కార్యకలాపాలపై కొనసాగుతున్న దర్యాప్తులో భాగంగా, షహరాన్‌పూర్ జిల్లాకు చెందిన హారీష్ అలీని ఆదివారం మొరదాబాద్‌లో అరెస్ట్ చేసినట్లు ఎటిఎస్ ఒక ప్రకటనలో తెలిపింది. బిడిఎస్ (డెంటిస్ట్) రెండో సంవత్సరం చదువుతున్న హారీష్ అలీ, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్‌మీడియా ప్లాట్‌ఫారమ్‌లు మరియు సెషన్, డిస్కార్ట్ వంటి ఎన్‌క్రిప్టెడ్ అప్లికేషన్‌ల ద్వారా ఐసిస్ సభ్యులు, సానుభూతిపరులతో సంబంధాలు కలిగి ఉన్నాడని అధికారులు పేర్కొన్నారు. ఐసిస్ భావజాలాన్ని ప్రచారం చేయడానికి, దేశంలో ఉగ్రవాద సంస్థను బలోపేతం చేయడానికి వ్యక్తులను నియమించడం లక్ష్యంగా ఆన్‌లైన్ గ్రూపులను సృష్టిస్తున్నారని ఎటిఎస్ తెలిపింది. నిందితులు అల్ ఇత్తిహాద్ మీడియా ఫౌండేషన్ అనే పేరుతో ఒక ప్రత్యేక గ్రూపును కూడా నడిపారని, భారత్‌తో పాటు విదేశాల్లో ఐసిస్ నెట్‌వర్క్‌లోని వ్యక్తులతో సంబంధాలు కొనసాగించారని అధికారులు తెలిపారు. లక్నోలోని ఎటిస్ పోలీస్ స్టేషన్‌లో యుఎపిఎ మరియు బిఎన్ఎస్‌లోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు ఎటిఎస్ పేర్కొంది.

-------

# ఇటానగర్‌లో విరిగిపడ్డ కొండచరియలు
## గోడకూలి నలుగురు మృత్యువాత



**ఇటానగర్,మార్చి17(ఆర్ఎన్ఎ):**
కొండచరియలు విరిగిపడడంతో గోడ కూలి నలుగురు మృతి చెందారు. ముగ్గురికి గాయాలయ్యాయని ఇటానగర్ అధికారులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. సోమవారం సాయంత్రం ఇటానగర్‌లో నీతి బీహార్ ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. మృతి చెందిన వారిని చోకి తసర్, రతన్ బర్మాన్, గోడక్ రాజా, గోడక్ టాబిన్‌లుగా అధికారులు గుర్తించారు. నిర్మాణ పనుల్లో భాగంగా కొంతమంది కార్మికులు అక్కడ పనిచేస్తున్నారు. ఈ సమయంలోనే ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. సమాచారం అందిన వెంటనే ఎస్‌డిఆర్ఎఫ్ బృందం, జిల్లా యంత్రాంగం అక్కడికి చేరుకుని రెస్క్యూ ఆపరేషన్ ప్రారంభించారు. రెస్క్యూ బృందం ఘటనా స్థలం నుంచి నాలుగు మృతేహాలను వెలికితీశారు. గాయపడిన వారిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు అని ఇటానగర్ ఎస్‌పి జుమార్ బసర్ మీడియాకు వెల్లడించారు.

# ప్రభాస్ ..ఫౌజీ దసరాకు పక్కా

## శరవేగంగా సాగుతున్న షూటింగ్



ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్న రెబల్ స్టార్ ప్రభాస్ .. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బాక్సాఫీస్ వద్ద సునామీ సృష్టించేందుకు సిద్ధమవుతున్నాడు. అందులో హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న హిస్టారికల్ వార్ డ్రామా 'ఫౌజీ' పై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను ఈ ఏడాది దసరాకు రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. అయితే, అనుకున్న సమయానికి షూటింగ్ ఫినిష్ అవడం కష్టమని, ఫలితంగా పోస్ట్‌పోన్ అయ్యే ఛాన్స్ ఉందనే వార్తలు వినిపిస్తున్నాయి. కానీ ఏది ఏమైనా సరే ఈ చిత్రాన్నివిజయదశమి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ గట్టిగా ఫిక్స్ అయ్యారట. దసరా సీజన్ టాలీవుడ్‌లో అతిపెద్ద సినిమాలకు కలిసొచ్చే సమయం కావడంతో, ఆ లోపే పోస్ట్ ప్రొడక్షన్ పనులను కూడా పూర్తి చేయాలనే పట్టుదలతో ఉన్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. దర్శకుడు హను రాఘవపూడి విజన్‌పై పూర్తి నమ్మకంతో ఉన్న మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ, ఆయనకు పూర్తిగా 'ఫ్రీ హ్యాండ్' ఇచ్చినట్లు తెలుస్తోంది. టెక్నికల్ వాల్యూస్ విషయంలో ఎక్కడా రాజీ పడకుండా, అనుకున్న సమయానికి అవుట్‌పుట్ తీసుకురావడమే లక్ష్యంగా టీమ్ పనిచేస్తోంది. అన్నీ అనుకున్నట్టుగా జరిగితే.. ఈ ఏడాది జూలై లేదా ఆగస్టు లోపు షూటింగ్ మొత్తం పూర్తి చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రంతో ఇమాన్వీ హీరోయిన్‌గా టాలీవుడ్‌కి పరిచయం అవుతోంది. మొత్తంగా.. ఈ సినిమాతో ప్రభాస్ మరోసారి పాన్ ఇండియా లెవల్లో సెన్సేషన్ క్రియేట్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది.

------------

# చిరంజీవితో తప్పకుండా ఓ సినిమా చేస్తా

## ఉస్తాద్ ప్రమోషన్‌లో హరీష్ శంకర్



ఈ ఉగాదికి 'ఉస్తాద్ భగత్ సింగ్'తో పవన్ కల్యాణ్ అభిమానుల్లో జోష్ నింపనున్నారు దర్శకుడు హరీశ్ శంకర్. పవన్ హీరోగా ఆయన తెరకెక్కించిన ఈ సినిమా 19న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో వరుస ఇంటర్వ్యూలతో బిజీగా ఉన్నారు హరీశ్. తాజాగా ఆయన చిరంజీవి గురించి మట్లాడారు. ఈ ట్రైలర్ చూసి చిరంజీవి నాతో 20 నిమిషాలు మాట్లాడారు. డైలాగులు బాగున్నాయన్నారు. పవన్ చాలా అందంగా ఉన్నారని ఆనందంగా చెప్పారు. ఆ ఫోన్ పెట్టేశాక నాకు ఓ విషయం అర్థమైంది. చిరంజీవికి పవన్ కల్యాణ్ తమ్ముడు మాత్రమే కాదు.. కొడుకు కూడా అనిపించింది. ప్రతి షాట్ గురించి చెబుతూ ఆయన మురిసిపోయారు. నేను చిరంజీవిని చాలాసార్లు కలిశాను. ఆయనతో కొన్ని యాడ్ ఫిల్మ్‌లు తీశాను. ఆయనతో నా సినిమా ప్రాసెస్‌లో ఉంది. కచ్చితంగా మెగాస్టార్‌తో ఒక 'రౌడీ అల్లుడు', 'దొంగ మొగుడు', 'గ్యాంగ్ లీడర్' లాంటి సినిమా చేసి తీరతాను' అని హరీశ్ చెప్పారు. పవన్‌కల్యాణ్ గొప్ప వ్యక్తి. 16 ఏళ్ల కుర్రాడిగా ఉన్నప్పటినుంచే సమాజం గురించి ఆలోచించేవారు. అందుకే ప్రతి విషయం పైనా స్పందిస్తారు. రాజకీయాల్లోకి వచ్చారు కాబట్టి జాతీయ సమైక్యత, సనాతన ధర్మం గురించి మాట్లాడుతున్నారని అందరూ అనుకుంటారు. కానీ, ఆయన ఖుషిలో 'యే మేరా జహాన్..' బద్రిలో 'ఐయామ్ యాన్ ఇండియన్' బాలులో 'ఇంతే ఇంతింతే సాంగ్' ఆ తర్వాత 'గుడుంబా శంకర్'లో 'లేలే లేలే ఇవ్వాళే లేలే..' ఇలా ప్రతి సినిమాలోని పాటల్లో ఆయన ఏదోఒక సందేశం ఇస్తూనే ఉన్నారు. పవన్ గురించి ఒక్క మాటలో చెప్పాలంటే.. శ్రీశ్రీ పద్యానికి ప్యాంట్ షర్ట్ వేసి స్వాగ్ అనే ఒక ఆయువు పోస్తే అదే పవన్‌కల్యాణ్. అవతల వ్యక్తిని గౌరవించే పద్ధతి, ఒక మాట ఇస్తే దానిపై నిలబడేతత్వం. సినిమాలో సహజంగా కనిపించడం కోసం ఆయన పడే కష్టం అన్ని ఆయన గొప్పతనానికి నిదర్శనం. చిన్న డైలాగ్ కోసం కూడా రిహార్సల్స్ చేస్తారు. టైం తీసుకొని బాగా వచ్చేవరకూ ప్రాక్టీస్ చేస్తూనే ఉంటారు అని ప్రశంసించారు.

# బాలీవుడ్ అశ్లీలతపై కఠిన నియంత్రణ ఉండాల్సిందే



బాలీవుడ్ తన స్థాయిని దిగజార్చుకుంటూ, ప్రేక్షకులను ఆకర్షించడం కోసం అన్ని హద్దులను దాటేస్తోందని స్టార్ హీరోయిన్, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ ఘాటుగా విమర్శించారు. చౌకబారు ట్రిక్కులతో అశ్లీలతను ప్రోత్సహిస్తున్న సినీ పరిశ్రమ తీరును దేశమంతా ఛీకొడుతున్నా, వారికి ఏమాత్రం సిగ్గు ఉన్నట్లు అనిపించడం లేదని ఆమె మండిపడ్డారు. ఇలాంటి అభ్యంతరకర ప్రదర్శనలకు చెక్ పెట్టాలంటే ప్రభుత్వం బాలీవుడ్‌పై కచ్చితంగా కఠినమైన నియంత్రణ విధించాలని, అప్పుడే ఈ అశ్లీలతకు ఎండ్ కార్డ్ పడుతుందని కంగనా గట్టిగా నొక్కి చెప్పారు.
అసలు ఈ వివాదం 'కేడీ.. ది డెవిల్' అనే కన్నడ చిత్రం కోసం రూపొందించిన హిందీ పాటతో మొదలైంది. ఈ పాటలోని సాహిత్యం పచ్చిగా, డబుల్ మీనింగ్ డైలాగులతో ఉందంటూ నెటిజన్లు సోషల్ మీడియాలో విరుచుకుపడుతున్నారు. కేవలం సాధారణ ప్రజలే కాకుండా, ప్రముఖ గాయకుడు అర్మాన్ మాలిక్ కూడా కమర్షియల్ సాంగ్ రైటింగ్ ఇంతగా దిగజారిపోవడం బాధాకరమంటూ తన అసహనాన్ని వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తడంతో నోరా ఫతేహి నటించిన ఈ పాటను ఇప్పటికే యూట్యూబ్ నుంచి తొలగించారు. అంతేకాకుండా, నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ కూడా ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకుని చిత్ర బృందానికి నోటీసులు జారీ చేయడం గమనార్హం.

# విడుదలకు ముందే ఓవర్సీస్‌లో ఉస్తాద్ వసూళ్ల మోత

పవర్ స్టార్ పవన్ కల్యాణ్, దర్శకుడు హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఉస్తాద్ భగత్ సింగ్' విడుదలకు కేవలం రెండు రోజులే మిగిలి ఉంది. సినిమాపై ఇప్పటికే అంచనాలు ఆకాశాన్ని అంటుతుండగా, విడుదలకు ముందు వస్తున్న అప్‌డేట్లు అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతున్నాయి. ముఖ్యంగా ఓవర్సీస్ మార్కెట్‌లో ఈ చిత్రం సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. నార్త్ అమెరికాలో ప్రీమియర్ షోలకు ఇంకా సమయం ఉండగానే, అడ్వాన్స్ బుకింగ్స్ ద్వారా ఏకంగా 250ఖ డాలర్ల (సుమారు రూ. 2.31 కోట్లు) మార్క్‌ను దాటేసింది. ఈ ట్రెండ్ చూస్తుంటే ప్రీమియర్లతోనే భారీ వసూళ్లు ఖాయమని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.
మరోవైపు దర్శకుడు హరీశ్ శంకర్ సినిమా ఫైనల్ అవుట్‌పుట్‌పై పూర్తి సంతృప్తిని వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ద్వారా స్పందిస్తూ... "సినిమా ఫైనల్ వెర్షన్ చూశాను. చాలా సంతోషంగా ఉంది. అభిమానులకు కావాల్సిన మాస్ ఎంటర్‌టైన్‌మెంట్ కచ్చితంగా లభిస్తుంది" అని ధీమా వ్యక్తం చేశారు. ఆయన మాటలు సినిమాపై అంచనాలను మరింత పెంచాయి. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తోంది. పవన్ సరసన శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్నారు. సినిమాలో పవన్ మాస్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనుండగా, కీలక పాత్రల్లో పార్థిబన్, గౌతమి, రావు రమేశ్ వంటి ప్రముఖ నటులు నటిస్తున్నారు. సినిమాకు సంగీతం మరో ప్రధాన బలంగా నిలుస్తోంది. దేవిశ్రీ ప్రసాద్ అందించిన పాటలు ఇప్పటికే చార్ట్‌బస్టర్‌లుగా నిలిచాయి. దీనికి తోడు నేపథ్య సంగీతాన్ని స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ థమన్ అందించడం విశేషం. ఆయన అందించిన పవర్‌ఫుల్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ యాక్షన్ సన్నివేశాలను మరో స్థాయికి తీసుకెళ్తుందని చిత్రబృందం నమ్మకంగా చెబుతోంది. అలాగే, సాధారణ ప్రేక్షకులకు కూడా అందుబాటులో ఉండేలా టికెట్ ధరలను నిర్ణయించడం సినిమాకు కలిసొచ్చే అంశంగా మారింది. ఈ నిర్ణయం వల్ల ఓపెనింగ్స్ మరింత భారీగా ఉండే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. పెరుగుతున్న క్రేజ్, అడ్వాన్స్ బుకింగ్స్ జోరు చూస్తుంటే 'ఉస్తాద్ భగత్ సింగ్' బాక్సాఫీస్ వద్ద భారీ విజయం సాధించడం ఖాయంగా కనిపిస్తోంది.



# వ్యక్తిగత జీవితాలపై కెమెరాల కన్ను

## ముంబై నుంచి చెన్నైకి పాకిన జాడ్యం

## విజయ్, త్రిషల వ్యవహారంపై ఖుష్బూ



విజయ్, త్రిషల గురించి కొన్ని రోజులుగా వస్తోన్న వార్తలపై నటి ఖుష్బూ మరోమారు స్పందించారు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో త్రిష గురించి మాట్లాడుతూ.. ఆమె చాలా హుందాగా ఉంటుందన్నారు. తెలియని వారు చేసే కామెంట్స్ గురించి ఆలోచించాల్సిన అవసరం లేదన్నారు. 'ప్రస్తుతం మనం ఎలాంటి రోజుల్లో ఉన్నామంటే.. ఎవరైనా తుమ్మినా వాళ్లను నిందించేస్తున్నాం. ఇది చాలా దురదృష్టకరం. నాకు విజయ్, త్రిష ఇద్దరూ బాగా తెలుసు. ముఖ్యంగా త్రిష నాకు చాలా సన్నిహితురాలు. నాకు తెలిసిన గొప్ప మహిళల్లో తను ఒకరు. ఎంతో మృదుస్వభావి అని చెప్పారు. ఇక రూమర్స్ సృష్టించేవారు, ఫొటో గ్రాఫర్లను ఉద్దేశించి ఖుష్బూ మాట్లాడుతూ.. ఈ ఫొటోగ్రాఫర్లు ప్రతిచోటా సెలబ్రిటీల వెనకపడటం అనేది ముంబయిలో చూస్తుంటాం. ఇప్పుడు ఆ సంస్కృతి చెన్నైలో కూడా మొదలవడం బాధాకరం. ఎదుటివారి వ్యక్తిగత జీవితాల గురించి కామెంట్స్ చేసేవారు.. తమ సమస్యల కంటే ఇతరుల జీవితాల్లో ఏం జరుగుతుందో తెలుసుకోవడానికే ఇష్టపడతారు. ఒకరి గురించి తప్పుగా మాట్లాడుతూ వారు ఒక రకమైన పైశాచిక ఆనందాన్ని పొందుతుంటారు. ఇలాంటి కామెంట్స్ చేసేవారిలో 99.9 శాతం మంది ఎవరో కూడా మనకు తెలియదు. అలాంటివారు చేసే వ్యాఖ్యలకు స్పందిస్తూ మన విలువైన సమయాన్ని వృథా చేసుకోవాల్సిన అవసరం లేదని నేను భావిస్తున్నాను అని ఖుష్బూ అన్నారు. ఇటీవల కూడా ఖుష్బూ వీరిద్దరి గురించి మాట్లాడారు. 'ఈ వ్యవహారంతో ప్రజలకు ఏం సంబంధం ఉందో నాకు అర్థంకావట్లేదు. అది వారి వ్యక్తిగతం. దీనిని ఎందుకు పెద్ద విషయంలా చూస్తున్నారు?' అని పేర్కొన్నారు.



# పవన్ కోసం కథ కూడా వినలేదు.. పదేళ్ల నా కల నెరవేరింది: రాశీ ఖన్నా

పవర్ స్టార్ పవన్ కల్యాణ్‌తో కలిసి నటించాలన్న తన చిరకాల స్వప్నం 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రంతో నెరవేరిందని ప్రముఖ నటి రాశీ ఖన్నా అన్నారు. గ్లామర్ పాత్రలతో పాటు నటనకు ప్రాధాన్యమున్న పాత్రలను ఎంచుకుంటూ దశాబ్ద కాలంగా టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న ఆమె, ఈ సినిమా విడుదలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో పలు ఆసక్తికర విశేషాలను మీడియాతో పంచుకున్నారు. హరీశ్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. "నా తొలి చిత్రం చేస్తున్నప్పటి నుంచే పవన్ కల్యాణ్ గారి స్టార్‌డమ్, పవనిజం గురించి ఎంతో విన్నాను. ఆయనతో ఒక్క సినిమా అయినా చేయాలని అప్పటినుంచే అనుకున్నాను. అందుకే హరీశ్ శంకర్ గారు ఈ అవకాశం ఇవ్వగానే, కథ కూడా వినకుండానే వెంటనే ఓకే చెప్పేశాను" అని రాశీ ఖన్నా తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. పవన్ కల్యాణ్‌తో పనిచేయాలనే కోరికతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె స్పష్టం చేశారు. ఈ సినిమా కోసం తాను ఎంతో కష్టపడ్డానని రాశీ తెలిపారు. పవన్ కల్యాణ్ గారి బిజీ షెడ్యూల్స్ కారణంగా తన డేట్స్‌ను సర్దుబాటు చేసుకున్నానని, కొన్నిసార్లు పగలు, రాత్రి తేడా లేకుండా 24 గంటల పాటు కూడా పనిచేశానని గుర్తుచేసుకున్నారు. ఈ చిత్రంలో తాను 'శ్లోక' అనే ఆధునిక యువతి పాత్రలో కనిపిస్తానని, తనపై చిత్రీకరించిన ఒక మాస్ పాట అభిమానులను ఉర్రూతలూగిస్తుందని ఆమె వివరించారు. 'గబ్బర్ సింగ్' తరహాలోనే 'ఉస్తాద్ భగత్ సింగ్' కూడా పక్కా మాస్ ఎంటర్‌టైనర్‌గా, అదే సమయంలో మంచి కుటుంబ కథాంశంతో అలరిస్తుందని రాశీ ధీమా వ్యక్తం చేశారు. ఈ సినిమాతో ప్రేక్షకులు మళ్లీ 'వింటేజ్ పవన్ కల్యాణ్'ను తెరపై చూస్తారని ఆమె అన్నారు. శ్రీలీల మరో కథానాయికగా నటించిన ఈ చిత్రం ఈ నెల 19న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. 2014లో 'ఊహలు గుసగుసలాడే' చిత్రంతో తెలుగు తెరకు పరిచయమైన రాశీ ఖన్నా, తొలి చిత్రంతోనే విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు. ఆ తర్వాత 'బెంగాల్ టైగర్', 'సుప్రీమ్', 'జై లవ కుశ', 'తొలిప్రేమ' వంటి విజయవంతమైన చిత్రాలతో అగ్ర కథానాయికగా ఎదిగారు. కేవలం తెలుగులోనే కాకుండా తమిళ, హిందీ చిత్ర పరిశ్రమల్లోనూ నటిస్తూ తన కెరీర్‌ను విజయవంతంగా కొనసాగిస్తున్నారు.

# ఆసుపత్రిలో ప్రసవం అభాగ్యురాలు

- ఆధార్ కార్డు ఉంటేనే వాహనం వర్తింపు
- ఆసుపత్రి డ్రైవర్ నిర్వాహకం
- అధికారుల పర్యవేక్షణ లోపం
- అభాగ్యురాలైన తల్లి, బిడ్డకు నరకం
- శిశువు,తల్లిని ఓ వాహనంలో తీసుకెళ్లిన వైనం






అభాగ్యురాలికి కలిగిన నవజాత శిశువు (ఫైల్ ఫోటో)



అభాగ్యురాలికి కలిగిన నవజాత శిశువును ఎత్తుకున్న ఆశ్రయ నిర్వాహకులు (కృష్ణారెడ్డి భార్య)

**రిపబ్లిక్ క్రైమ్, మార్చి 17, అనంతపురం**

గత ఆరు నెలల క్రితం గర్భవతిగా ఉన్నప్పుడే ఓ మానసిక వికలాంగురాలను ఆశ్రయ అనాధాశ్రమంలోకి తీసుకొచ్చారు. అనంతరం అనాధాశ్రమంలో ఆ భాగురాలికి ఆశ్రయం నిర్వాహకులు కాటి గాని కాలువ కృష్ణారెడ్డి మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా అడుగులు వేశారు. అందులో భాగంగా కొద్దిరోజుల క్రితం ఆమెను డెలివరీ కోసం అనంతపురం సర్వజన ఆసుపత్రిలో చేర్చారు. అనంతరం ఆ అభాగ్యురాలు ఓ బిడ్డకు జన్మనిచ్చింది. ప్రస్తుతం తల్లి, బిడ్డ సురక్షితంగా ఉన్నారు. అయితే అభాగ్యురాలను తిరిగి మంగళవారం సాయంత్రం 4:39 గంటలకు ఆశ్రయ ఆశ్రమానికి వారిని తీసుకెళ్లేందుకు తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ వాహనాన్ని ఆశ్రయ నిర్వాహకులు అడగడంతో వాహన డ్రైవర్ ఆధార్ కార్డు ఉంటే తప్ప వాహనంలో తీసుకువెళ్లనని ఖరాఖండిగా చెప్పారు. అయితే ఆ అభాగ్యురాలికి ఆధార్ కార్డు లేనందున వారిని ఆశ్రమానికి తీసుకు వెళ్లేందుకు ఆశ్రయ నిర్వాహకులు, కృష్ణారెడ్డి తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఉచిత వైద్యం తో పాటు ప్రభుత్వం ఏర్పాటు చేసిన తల్లి బిడ్డ ఉచిత వాహనం రోగులకు అందుబాటులో లేకపోవడంతో తీవ్ర అసహనం వ్యక్తపరిచారు. ఈ విషయాన్ని సదరు "రిపబ్లిక్"దినపత్రిక రిపోర్టర్ ఆసుపత్రి సూపర్డెంట్ కు ఫోన్ చేయగా..సూపర్డెంట్సిబ్బంది మేడం కలెక్టర్ మీటింగ్ లో ఉందని చెప్పారు.

దీంతో ఆసుపత్రి ఆర్ఎంఓ కు ఫోన్ చేయగా రిపోర్టర్ ఫోన్ కు స్పందించడం లేదు. దీంతో ఆశ్రయ నిర్వాహకులు కృష్ణారెడ్డి మానసిక అభాగ్యురాలితో పాటు ఆమె శిశువును వ్యయ ప్రయాసాల కోర్చి ఓ వాహనంలో వారిని ఆశ్రమానికి తీసుకెళ్లారు. ఇది ఇలా ఉంటే ఆసుపత్రిలో తల్లీబిడ్డ ఎక్స్ప్రెస్ వాహనం పేద రోగులు కోసం పనిచేయాల్సి ఉంది. అయితే అధికారుల వైఫల్యం, వాహన డ్రైవర్ల నిర్లక్ష్యం వల్ల రోగుల నిండు ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. పురిటి బిడ్డతో ఉన్న మానసిక అభాగ్యురాలను సర్వజన ఆసుపత్రిలో ఉన్న తల్లి బిడ్డ వాహనంలో వారిని తీసుకెళ్లేందుకు నిరాకరించారు. వీరి నిర్వాహకం వల్ల రోగులు ఇళ్లకు చేరాలంటేనే సమస్యతో కూడుకున్న విషయమని చెప్పకనే చెప్పవచ్చు. పర్యవేక్షించాల్సిన అధికారులే తమకేమీ పట్టనట్టు ఉన్నారా.. లేక తెలిసి కూడా సమన్వయ లోపమా అర్థం కాని పరిస్థితి సర్వజన ఆసుపత్రిలో నెలకొంది. అసలే అభాగ్యురాలు ఆపై నవజాత శిశువు తన ఒడిలో ఓలలాడుతోంది వాహన డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల ఆ తల్లి బిడ్డ ఎంత శోభ అనుభవించారో .. ప్రభుత్వ ఆసుపత్రిలో అధికారుల పర్యవేక్షణ లోపం ఎంతైనా ఉంది.అయితే రోగులకు బాసటగా నిలవాల్సిన ఆసుపత్రి సిబ్బంది ఇంత నిర్వాకం ప్రదర్శిస్తున్నారు. వీరిపైఆసుపత్రి పర్యవేక్షణ అధికారి స్పందించి తక్షణ శాఖ పరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## వైద్యానికే రోగం .. రోగులకు నరకం



రోగిని తన బంధువులే స్ట్రక్చర్ పై తీసుకెళ్తున్న దృశ్యం

పెద్దసుపత్రికే రోగం చేసినట్టు ఉంది. దీంతో రోగులు నరకం అనుభవిస్తున్నారు. పేరుకే పెద్దాసుపత్రి సేవలందించడంలో వైద్యుల నిర్లక్ష్యం. సర్వజన ఆసుపత్రిలో రోగులు కష్టాలు వర్ణనాతీతం. పట్టించుకునే నాధుడే కరువయ్యారు. అనంతపురం సర్వజన ఆసుపత్రిలో సిటీ స్కాన్ కోసం రోగిని స్ట్రక్చర్ పై బంధువులే తీసుకెళు న్నారు. శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం నియోజకవర్గ పరిధిలోని కిరికెర గ్రామానికి చెందిన నరసమ్మ వెట్టి (65)ను హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రి నుంచి నుంచి మెరుగైన వైద్యం కోసం అనంతపురం సర్వజన ఆసుపత్రికి రోగిని రెఫర్ చేయడంతో అక్కడ నుంచి 100 కిలోమీటర్లు వచ్చిన రోగితో సహా వారిబంధువులు సిటీ స్కాన్ కోసం ఇలా స్ట్రక్చర్ పై రోగిని తోసుకుంటూ వెళ్తున్నారు. మంగళవారం సాయంత్రం 4: 59 గంటలకు ఆసుపత్రిలో రోగిని ఆమె బంధువులు సిటి స్కాన్ కోసం వార్డులోకి తీసుకెళ్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల నిరుపేదలు వైద్యం కోసం నానా అవస్థలు పడాల్సి వస్తోంది. ఆసుపత్రి పరిసరాలు, బాత్ రూమ్ లు దుర్వాసన రావడంతో రోగులు నానా అవస్థలకు గురవుతున్నారు. ఆసుపత్రులలో పారిశుద్ధ్యం మెరుగుపడడం లేదు. అత్యవసర చికిత్స కోసం పేషెంట్లు ఆదరాబాదరగా వస్తే... వీల్ చైర్ లో కాదు కదా స్ట్రక్చర్ లో కూడా తీసుకెళ్లే దిక్కు కూడా లేదు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో స్ట్రక్చర్ లు ఉన్నా కూడా రోగులను తీసుకెళ్లే సిబ్బంది లేరు. రోగుల వెంట వచ్చే బంధువులే తీసుకెళ్లాడమో, మూసుకుల్లడమో ప్రభుత్వ సర్వజనా సుపత్రిలో జరుగుతుంది. సిబ్బంది కొరతతో పాటు వైద్యుల కొరత సరోజన ఆసుపత్రిని వేధిస్తోంది.

---

## ఆసుపత్రి అభివృద్ధికి పటిష్ట చర్యలు

**జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్**

**మెరుగైన వైద్య సేవలు అందించండి**

**అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**

**ఆసుపత్రి అభివృద్ధి సమావేశంలో వెల్లడి**



**అనంతపురం వైద్యం, మార్చి 17,(రిపబ్లిక్ న్యూస్):**

అనంతపురం సర్వజన ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమీక్ష సమావేశం స్థానిక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలోని కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ మరియు చైర్మన్ ఓ. ఆనంద్ ఈ సమావేశమునకు కమిటీ ఉపాధ్యక్షుడు స్థానిక శాసనసభ్యులు దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ హాజరయ్యారు. సమావేశానికి ముందుగా సూపర్డెంట్ డా. మల్లేశ్వరి ఆస్పత్రి ప్రగతి , పనితీరును సమావేశంలో వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, వేసవికాలం దృష్టిలో ఉంచుకొని ఏసీలను మరమ్మత్తులు చేసి అందుబాటులోకి తేవాలని, ఆసుపత్రిలో అగ్ని ప్రమాదాలు ప్రాణ నష్టం జరగకుండా నిబంధనల మేరకు అన్ని పనులు చేపట్టాలని, అందుబాటులో అన్ని రకాల మందులను ఉంచాలని, ప్రస్తుతం జరుగుతున్న సివిల్ పనులను వెంటనే పూర్తి చేయాలని, ఆసుపత్రి ప్రాంగణంలో క్షయ నివారణ కేంద్రాన్ని జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి సి.డి .హాస్పిటల్ కు మార్చాలని, అందుబాటులో ఉన్న రూ.86 లక్షల బడ్జెట్ ను ఆసుపత్రికి కావలసిన పరికరాల కొనుగోలుకు తగిన అనుమతినిస్తూ పలు తీర్మానాలు చేశారు. ఎన్టీఆర్ వైద్య సేవలు నామమాత్రంగా కాకుండా మరింతగా మెరుగు పరుచుకోవాలని అలా జరగని పక్షంలో మెరుగుపరచకపోతే ఏజెన్సీని మార్చాలన్నారు. కార్పొరేట్ రెస్పాన్సిబిలిటీ సి ( ఎస్ ఆర్ ఫండ్స్) క్రింద విరాళం ఇచ్చిన హుండై మోల్డిస్ సంస్థ వారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

అనంతరం శాసన సభ్యులు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ ఆసుపత్రి అభివృద్ధికి ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య పెరుగుతున్నదని ఆ మేరకు అవసరమైన సేవల అదనపు బడ్జెట్ కోసం ఆరోగ్య శాఖ మంత్రి గారికి ప్రత్యేక లేఖ వ్రాస్తానని అవసరమైన మేరకు నిధుల మంజూరుకు ప్రయత్నం చేస్తానన్నారు. అలాగే ఆసుపత్రి పారిశుధ్యం మెరుగుపడాలనీ తాగునీటి సమస్య రాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మల్లేశ్వరి, హాస్పిటల్, వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డా.శంకర్, అడ్మినిస్ట్రేటర్ డిప్యూటీ కలెక్టర్ మల్లికార్జున రెడ్డి, ఆర్ ఎం ఓ డా. హేమలత, సూపర్ స్పెషాలిటీ డిప్యూటీ సూపర్డెంట్ డా. బెన్డిక్ట్, డిఎంహెచ్ఓ ఈ బి దేవి, డి సి హెచ్ ఎస్ డా.డేవిడ్ సెల్వ రాజ్, డా. శ్రీనివాస్ సౌరి, ఈ.ఈ నవీన్ కుమార్, మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావు, కమిటీ సభ్యులు ఓ.రత్నమయ్య, మిద్దుల నరసింహులు, కొప్పుల వెంకటరమణయ్య మరియు అన్ని విభాగాల శాఖధిపతులు పాల్గొన్నారు.



## జాతీయస్థాయి దివ్యాంగ క్రీడాకారుడు గౌతమ్ ను సత్కరించిన ఐఎంఏ రాష్ట్ర నాయకులు

**-ఆర్థిక సహకారం అందజేసిన ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బాలరాజు**

**-నంద్యాల వైద్యుల దివ్యాంగుల సేవలు దేశంలోనే ఆదర్శప్రాయం: ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బాలరాజు**

**- దివ్యాంగ క్రీడాకారులకు సహకారం అందజేసి ప్రోత్సహిస్తాం: నంద్యాల జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ**




**నంద్యాల మార్చి 17( రిపబ్లిక్ న్యూస్) :**

ఈనెల 18వ తేదీ నుండి 21వ తేదీ వరకు ఒరిస్సా రాష్ట్రంలోని భువనేశ్వర్ లో జరగనున్న 24వ జాతీయ పారా ( దివ్యాంగ) అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ పోటీలలో షాట్ పుట్ విభాగంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో విజేతగా నిలిచి రాష్ట్రం తరఫున పాల్గొనేందుకు ఎంపికైన నంద్యాల జిల్లా దివ్యాంగ క్రీడాకారుడు గౌతమ్ ను ఐఎంఏ రాష్ట్ర నాయకులు ఘనంగా సత్కరించారు.

నంద్యాల జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ఆధ్వర్యంలో స్థానిక మధుమణి సమావేశ భవనంలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బాలరాజు, రాష్ట్ర ఐఎంఏ ప్రెసిడెంట్ ఎలెక్ట్ డాక్టర్ పి.ఎస్. శర్మ, రాష్ట్ర ఐఎంఏ ఉపాధ్యక్షులు ఏవి సుబ్బారెడ్డి, రాష్ట్ర ఐఎంఏ ప్రధాన కార్యదర్శి సుభాష్ చంద్రబోస్, ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు డాక్టర్ పనిల్ కుమార్, డాక్టర్ సునీల్ కుమార్, రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఫణిధర్ లు గౌతమ్ ను శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బాలరాజు గౌతమ్ కు రెండు వేల రూపాయల నగదు సహకారం అందజేశారు.

ఈ సందర్భంగా డాక్టర్ బాలరాజు మాట్లాడుతూ దివ్యాంగులను అన్ని రంగాలలో ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని అన్నారు. నంద్యాల వైద్యులు దివ్యాంగులకు అందిస్తున్న సేవలు దేశంలోనే ఆదర్శప్రాయం అని కొనియాడారు.

డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ గౌతమ్ జాతీయస్థాయిలో కూడా విజేతగా నిలిచి రాష్ట్రానికి నంద్యాల జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. దివ్యాంగులలో క్రీడల పట్ల ఆసక్తి ఉన్నవారు నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

## అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది.. - అన్నం పరబ్రహ్మ స్వరూపం..

**మహానంది, మార్చి 17, (రిపబ్లిక్ న్యూస్)**

అన్ని దానాల కన్నా అన్నదానం చాలా గొప్పదని ఇసుకపల్లి మహేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజున ఇసుకపల్లికి చెందిన యాసం చంద్ర శేఖర్ రెడ్డి, సునీల్ కుమార్ రెడ్డి, హరిబాబు ల ఆధ్వర్యంలో ఉగాది పండుగను పునస్కరించుకొని మహానందికి వచ్చే కన్నడ భక్తుల కోసం ఎం సి ఫారం గ్రామ సమీపాన ఉన్న శ్రీ మారమ్మ ఆలయం దగ్గర అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ హిందూ పురాణాల ప్రకారం, దానాల్లో ఉత్తమమైన దానం అన్నదానమని పెద్దలు చెబుతారు. ఎందుకంటే ఒకపూట భోజనం పెట్టి ఆకలితో ఉన్న వారి కడుపు నింపొచ్చు. ఇలా ఇతరుల కడుపు నింపడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుందని చాలా మంది నమ్ముతారని అందులో భాగంగానే రోజుకు 2000 మందికి చొప్పున ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్థుడైన హెడ్మాస్టర్ లక్ష్మణ్ నాయక్ స్థానిక యువకులు పాల్గొని భక్తులకు భోజనాలు వడ్డించసాగారు.





printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com